జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ | బుధవారం 30 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :257 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సామాన్యులకు తీపికబురు



- రైతుబజార్లలో రూ.35కే కిలో ఉల్లి
- ధరల స్థిరీకరణలో భాగంగా సబ్సిడీ ధరకు ఉల్లిపాయలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఉల్లి ధరల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి
- రైతు బజార్లలో కిలో ఉల్లి రూ. 35కే విక్రయం
- మొదటి దశలో విజయవాడలో రేపటి నుంచి అమ్మకాలు
- కుటుంబానికి నెలకు 2 కిలోల చొప్పున పంపిణీ

**అమరావతి**

మార్కెట్లో ఉల్లి ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులకు తీపికబురు అందించింది. ధరల స్థిరీకరణలో భాగంగా సబ్సిడీ ధరకు ఉల్లిపాయలను అందించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రైతు బజార్లలో కిలో ఉల్లిపాయలను కేవలం రూ. 35కే విక్రయించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. సబ్సిడీ ఉల్లి విక్రయాలను - మిగతా3లో



## మహిళలను ఇళ్లలో బంధించడం సమస్యకు పరిష్కారం కాదు

- జెన్‌జీ గళం విప్పాలి: రాహుల్
- మహిళలకు మరింత భద్రత కల్పించాలని నిరసనలు చేస్తున్న విద్యార్థులు
- వారికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- జెన్‌జీ యువతులు ఈ నిరసనల్లో పాల్గొనాలని పిలుపు

# సంక్షేమం, అభివృద్ధి మా మంత్రం



- పల్లె పండుగ 3.0 ప్రారంభం.. గ్రామాలకు రూ.11,085 కోట్లు: సీఎం చంద్రబాబు
- ఉదయగిరిలో 'పల్లె పండుగ-3' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.1,185 కోట్లు కేటాయించినట్లు ప్రకటన
- గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనతో తమ రెండేళ్ల పాలనను పోల్చిన ముఖ్యమంత్రి
- వెలిగొండ ఫేజ్-2 పూర్తితో పాటు ఉదయగిరి ప్రాంతానికి పలు ప్రాజెక్టులు మంజూరు
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ఎన్డీయే ప్రభుత్వ మంత్రమని స్పష్టీకరణ

**నెల్లూరు**

రాష్ట్రంలోని పల్లెల్లో నవోదయానికి నాంది పలుకుతూ ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'పల్లె పండుగ-3' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం రామాపురంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.11,085 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు సీఎం - మిగతా3లో

## గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల అభివృద్ధి

- చంద్రబాబు విజన్, మోదీ సహకారంతో గ్రామీణ ప్రగతి పరుగులు పెడుతోంది
- 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- రూ.1.30 లక్షల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడతామన్న పవన్

## దేశవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు




- ఆరుగురు అరెస్ట్- కీలక పత్రాలు, ఫోన్లు స్వాధీనం
- ఆరుగురు అనుమానితులను అరెస్ట్ చేసినట్లు చెప్పిన జాతీయ దర్యాప్తు సంస్థ
- ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లతో సహా అనేక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి

## సాంకేతికత, నైపుణ్యాలతోనే దేశాభివృద్ధి సాధ్యం



- అమెరికాకు 100 ఏళ్లు పట్టింది, భారత్‌కు 20 ఏళ్లు చాలు
- విజయవాడలో జరిగిన మిషన్ కర్మయోగి వర్క్‌షాప్
- ఉద్యోగుల సామర్థ్య పెంపులో ఏపీకి జాతీయ స్థాయిలో తొలి ర్యాంక్
- విజేతలకు అవార్డులు అందజేసి ప్రసంగించిన సీఎం చంద్రబాబు
- రెండో స్థానంలో కర్ణాటక, మూడో స్థానంలో ఒడిశా

**అమరావతి**

అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి అమెరికాకు వందేళ్లు పడితే, ఆసియా దేశాలకు ఆరు నుంచి ఏడు దశాబ్దాలు పడితే, చైనాకు 45 ఏళ్లు పట్టిందని, కానీ నేటి భారత్‌కు ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి 20 ఏళ్లు చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. సరైన నాయకత్వం, సాంకేతికత, అపారమైన యువశక్తితో ఈ అద్భుతాన్ని సాధించగల సత్తా భారత్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో మంగళవారం జరిగిన 'మిషన్ కర్మయోగి' వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచడంలో (కెపాసిటీ - మిగతా3లో



## వివేకా హత్య కేసులో లబ్ధిదారుడు జగనే

- వివేకా హత్య కేసులో అంతిమ లబ్ధిదారుడు జగనేనన్న మంత్రి అనగాని
- ఈడీ, సీబీఐ విచారణతో భయపడే ధర్నాల డ్రామాలు ఆడుతున్నారని ఆరోపణ
- డైవర్షన్ రాజకీయాలు మాని నిజాలు చెప్పాలని జగన్‌కు డిమాండ్
- ఉపాధ్యాయుడి మరణంపైనా వైసీపీ శవ రాజకీయం చేస్తోందని విమర్శ
- సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ

**మంగళగిరి**

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అసలైన, అంతిమ లబ్ధిదారుడు మాజీ ముఖ్యమంత్రి జగనేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈడీ, సీబీఐ దర్యాప్తు ముమ్మరం కావడంతో తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయని, అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు - మిగతా3లో

## 'తరంగ్ శక్తి' విన్యాసాల్లో అమెరికా ఏఫ్-35 యుద్ధ విమానాలు ఎంట్రీ



- హర్షం వ్యక్తం చేసిన యూఎస్ ఎంబసీ
- సెప్టెంబర్ 26-అక్టోబర్ 12 వరకు రాజస్థాన్‌లో 'తరంగ్ శక్తి' విన్యాసాలు
- ఈ సైనిక విన్యాసాల్లో యూఎస్‌కు చెందిన ఏఫ్-35 యుద్ధ విమానాలు అరంగేట్రం




## భారత్- చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయి

- సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని వెల్లడి
- న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్




## మోదీ రాజీనామా చేయాలి

- సీఈసీని వెంటనే తొలగించాలి: కాంగ్రెస్ డిమాండ్
- ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు
- ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని సీడబ్ల్యూసీ డిమాండ్
- తొలగించిన 13.30 కోట్ల ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని కోరిన కాంగ్రెస్
- దేశవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలు చేపడతామని ప్రకటన

# అధికారుల ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రతి లబ్ధిదారుడికి న్యాయం

## గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారులకు పూర్తి సమాచారం అందిస్తే ప్రతి ఒక్క లబ్ధిదారుడికి న్యాయం చేయగలుగు తామని గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణ అర్బన్ హౌసింగ్ అధికారులతో గుమ్మనూరు నారాయణస్వామి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గృహ నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందే లబ్ధిదారులకు ఎదురయ్యే సమస్యలు, వారు చేసు కోవాల్సిన దరఖాస్తులు, అవసరమైన ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. గతంలో గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారు లుగా ఉన్నవారు ఎదుర్కొం టున్న సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం, ప్రతి సమాచారాన్ని అర్హులైన లబ్ధిదారుల వరకు చేర వేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని నారాయణస్వామి సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎప్పటి కప్పుడు ఒకరికొకరు సమాచారం ఇచ్చిపుచ్చు కుంటూ పనిచేస్తే ఏ ఒక్క లబ్ధిదారుడు నష్టపోకుండా ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలను అందరికీ చేరవేయ వచ్చని అన్నారు. పట్టణ పరిధిలో సొంత స్థలం లేని నిరుపేదలకు రెండు సెంట్ల స్థలం కేటాయిస్తామని గౌరవ ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సమాచారం చేరేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన సమాచారం స్పష్టంగా తెలియజేసేందుకు అధికారులు, ప్రజాప్రతిని ధులు కలిసి పనిచేయాలని, పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా తదితర మాధ్య మాల ద్వారా ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని గుమ్మనూరు నారాయణస్వామి అధికారులకు సూచించారు.

## జాతీయ స్థాయి నీట్( పీజీ)పరీక్ష లో సత్తా చాటిన సాయి అనిల



**బనగానపల్లె :సెప్టెంబర్=29 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణంలోని పెండేకంటి నగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యుడు నేట్ల రామమోహన్ రెడ్డి గారి కుమార్తె సాయి అనిల జాతీయ స్థాయి నీట్ (పీజీ) పరీక్షలో 720 మార్కులకు గాను 560 మార్కులు సాధించి, జాతీయ స్థాయిలో 1537వ ర్యాంక్ మరియు నంద్యాల జిల్లాలో మొదటి ర్యాంకు సాధించారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి సాయి అనిలను, ఆమె తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థిని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సాయి అనిల స్వగ్రామమైన నందవరం గ్రామంలో భవిష్యత్తులో ప్రతి నెలా ఒక రోజు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు సాయి అనిల తన వంతు సేవలు అందిం చాలని ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డి సూచించారు.

## 13వ రోజుకు చేరిన వీఆర్ఏల సహాయ నిరాకరణ ఉద్యమం

వంటావార్పుతో వినూత్న నిరసన



**బనగానపల్లె:సెప్టెంబర్=29 ప్రజాజ్యోతి బనగానపల్లె:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీఆర్ఏ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నంద్యాల జిల్లా బనగానపల్లె మండల వీఆర్ఏలు తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సహాయ నిరాకరణ ఉద్యమం 13వ రోజుకు చేరుకుంది. ఈ సంద ర్భంగా బనగానపల్లె మండల వీఆర్ఏలు వంటావార్పు కార్య క్రమం నిర్వహించి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. 13 రోజులుగా తమ ఆందోళన కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి సమస్యల పరిష్కారంపై స్పష్టమైన స్పందన లేకపోవడంతో ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు వంటా వార్పు కార్యక్రమం చేపట్టినట్లు వీఆర్ఏలు తెలిపారు. వీఆర్ఏలు ప్రధానంగా తెలంగాణ తరహాలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారం దరినీ వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా వీఆర్ఏలుగా నియమిం చాలని, అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని, మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో అర్హులైన వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ వివిధ శాఖలకు సంబంధించిన బాధ్యతలను నిర్వహిస్తున్న వీఆర్ఏల సమస్య లను ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా చర్చలు జరి పి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. 13 రోజులుగా ఆందోళన కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభు త్వం వెంటనే స్పందించి వీఆర్ఏల సమస్యలకు పరిష్కారం చూపాలని వీఆర్ఏలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు గౌస్ పీరా, తలారి బాలుడు, తలారి సుబ్రహ్మణ్యం, తలారి బాలకృష్ణ, కే. హరిబాబు, తలారి ప్రసాద్, తలారి శ్రీనివాసులు తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు

# త్వరలోనే జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటుతాం గోళ్ల రాజేష్

**నంద్యాల:సెప్టెంబర్=29 ప్రజాజ్యోతి** త్వరలోనే జరుగబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటుతామని నంద్యాల వాసి వ్యాపారవేత్త గోళ్ల రాజేష్ అన్నారు నియోజకవర్గ ప్రజలందరికీ సుపరిచితులు నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక వేత్త గోళ్ళ రాజేష్.. గడిచిన రెండు సంవత్సరాలుగా నియోజక వర్గంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు,ఆర్థిక సహకారాలు అందిస్తూ ప్రతి వర్గానికి తన వంతు సహకారం అందిస్తూ దేవస్థానాలు, మసీదులు,చర్చీలు వాటి నిర్మాణ అభివృద్ధికి కృషి చేసిన గోళ్ళ రాజేష్ ఇప్పటికే కోట్ల రూపాయలు ఖర్చు చేస్తు వస్తున్నారు గోళ్ళ రాజేష్ తరపున పోటీ చేయబోయే మున్సిపల్ ఛైర్ పర్సన్,కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే మేము వార్డులలో చేసే అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తాం..గోళ్ళ రాజేష్ నా నియోజ వర్గం..నా జెండా.. నా అజెండా.. గోళ్ళ రాజేష్ నా పార్టీ..నా నియోజవర్గం నా మేనిఫెస్టో.. గోళ్ళ రాజేష్ 1) మున్సిపల్ చైర్మన్గా మా అభ్యర్థిని గెలిపిస్తే పేద ప్రజలకు అండగా మున్సి పల్ గేట్లు లేకుండా పూర్తిస్థాయిలో వాటిని మేమే భరిస్తాం గోళ్ళ రాజేష్ 2)మున్సిపల్ కౌన్సిల్ ద్వారా పట్టణ పరిధిలోని ఇంటి పన్నులను తగ్గించి పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం తగ్గిస్తాం.. గోళ్ళ రాజేష్ 3) ముఖ్యంగా నంద్యాల పట్టణంలోని ప్రతి ఒక్కరికి గౌరవాన్ని కల్పిస్తూ ప్రతి వార్డులో ప్రత్యేకమైన మూత్రశాలలు ఏర్పాటు చేస్తాం.. గోళ్ళ రాజేష్ 4) ప్రతి వార్డులో 1 రూపాయికే ప్లేట్ చపాతి, కర్రి,పప్పు,ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం ఏర్పాటు చేస్తాం.. గోళ్ళ రాజేష్ 5) త్వరలోనే నంద్యాల నియోజకవర్గం ప్రజల యువతి, యువకులకు ఉద్యోగాలను అందించే విధంగా ఒక ప్రత్యేకమైనటువంటి ఏర్పాటు చేయబోతున్నాం.. ఓ ఫ్యాక్టరీకి ఏర్పాటు చేయబోతున్నాం గోళ్ళ రాజేష్ 6) పట్టణంలోని ప్రతి వార్డులో కాలువలు,లైట్లు,త్రాగు నీరు,రోడ్లను ప్రజలకు ఇబ్బంది లేకుండా మా సొంత నిధులతో నిర్మాణాలు చేపడతాం.. గోళ్ళ రాజేష్ 7) మున్సిపల్ స్థలాలలో నంద్యాల ప్రజల సౌకర్యం కొరకు ఓ ప్రత్యేకమైన విధానం ద్వారా వారి వాహనాలకు ఉచితంగా పార్కింగ్ ఏర్పాటు చేయబోతున్నాం.. వాటి రక్షణకు ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేస్తాం.. గోళ్ళ రాజేష్ 8) నంద్యాల నియోజకవర్గంలో అధిక వడ్డీలతో విసిగి బేజారవు తున్న చిరు వ్యాపారస్తులకు వడ్డీ లేని రుణాలను మరింతగా విస్తృతం చేసి ప్రభుత్వాల సహకారంతో పాటు గోళ్ళ రాజేష్ ద్వారా వ్యక్తి గత లబ్ధిని ప్రతి వ్యాపారస్తులు పొందే విధంగా ప్రణాలిక రూపొందించ బోతున్నాం.. గోళ్ళ రాజేష్ 9) ప్రతి పేద కుటుంబానికి సంబందించిన కుల, మతాలకు అతీతంగా యువతీ,యువకులకు వారి వివాహాలకు ఆర్థిక సహకారం అందించేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటాం.. గోళ్ళ రాజేష్ 10) ప్రతిసారి చిరు వ్యాపారస్తుల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా వ్యాపారస్తులకు కష్టం లేకుండా ప్రత్యేకమైన తరహాతో నూతన విధానాలతో ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యను పూర్తిస్థాయిలో పరీష్కరిస్తాం.. గోళ్ళ రాజేష్




# రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు శాఖామాత్యులు శ్రీ బి సి జనార్ధన రెడ్డి స్కంధా కాలనీకి దసరా ధమాకా



**కోవెలకుంట్ల :సెప్టెంబర్=29 ప్రజాజ్యోతి** రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు శాఖామాత్యులు శ్రీ బి సి జనార్ధన రెడ్డి గారికి శతకోటి వందనాలు. ఈ రోజు వారు గతంలో కాలనీని సందర్శించి స్వయంగా పరిశీలించిన మేరకు, అధికారుల బృందం కాలనీని సందర్శించి, ముఖ్యంగా నాగలింగేశ్వర దేవాలయం వద్ద నుండి పాత పోలీస్ క్వార్టర్స్ మీదుగా కాలనీలోని రోడ్డు ను అనుసంధానిస్తూ డ్రైనుతో కూడిన రోడ్డును శాంక్షన్ చేయవలసిందిగా కాలనీవాసు లు విజ్ఞప్తి చేయగా ఆయన పరిశీలిస్తామని చెప్పియున్నారు. మంత్రి కాలనీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన హామీ మేరకుఈ రోజు కోవెలకుంట్ల అధికారుల బృందం కాలనీని సందర్శిం చింది. ఎమ్మార్వో ,ఎమ్డీఓ పంచాయితీ బోర్డు సివిల్ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రకాశ్ నాయుడు ,ఇతర అధికారుల బృందం కాలనీని సందర్శించి, నాగలింగేశ్వర దేవాలయం వద్ద నుండి, పాత పోలీస్ క్వార్టర్స్ మీదుగా స్కంధా కాలనీ దాకా 17 లక్షల రూపాయలతో గౌరవ మంత్రిగారైన శ్రీ బి సి జనార్ధన రెడ్డి గారి సూచన మేరకు సి సి రోడ్డు వేయుటకు నిర్ణయించా మని పంచాయతీ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ప్రకాశ్ నాయుడు తెలియజేశారు. దీని వల్ల కోవెలకుంట్ల ప్రజలంతా బై పాస్ లో కమ్యూనిటీ హాల్ లో ప్రతి రోజూ నిరంతరం యోగా సాధనకు కోవెలకుంట్ల ప్రజలంతా స్కంధా కమ్యూనిటీ హాలును ఉపయోగించుకోవడానికి ఈ రోడ్డు అనువుగా ఉంటుంది. అలాగే స్కంధాన్సీ కోవెల్ కమ్యూనిటీ పార్క్ లో ,దాతల సహకారంతో ఓపెన్ జిమ్ వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయనున్నాము. ఈ విధంగా కాలనీలోని కమ్యూనిటీ హాలును, కమ్యూనిటీ పార్క్ ను కోవెలకుంట్ల ప్రజలందరూ ఉపయోగించుకొనే విధంగా స్కంధాన్సీ కోవెల్ సర్వీస్ సొసైటీ బాధ్యత తీసుకోనున్నది. స్కంధాన్సీ కోవెల్ కాలనీ సమస్యలను సహృదయంతో దగ్గరుండి, పరిశీలించి,అర్థం చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ ,ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం తపిస్తున్న మన రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు శాఖామాత్యులు శ్రీ బి సి జనార్ధన రెడ్డి గారికి, కోవెలకుంట్ల పంచాయితీ బోర్డు కు, అధికారుల బృందానికి స్కంధాన్సీ కోవెల్ కాలనీ తరుపున ధన్యవాదాలు, కృతజ్ఞతలు బి.సి. జనార్ధన రెడ్డిగారికి శతకోటి వందనాలు

## గుండె జాగ్రత్తే.. ఆరోగ్యకరమైన జీవితానికి రక్షణ కవచం

గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచాలి

-- ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ విక్రమ్



**గుంతకల్లు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 29 ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం గుంతకల్లు పట్టణంలోని పల్స్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్స్ ఆసుపత్రి ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ విక్రమ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ విక్రమ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్. హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గడం వంటి అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమతుల్య ఆహారం, నిత్య వ్యాయా మం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించు కోవడం తో పాటు పొగాకు, మద్యపానం వంటి హానికర అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. గుండెకు సంబంధించిన లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన అన్నారు. ప్రజలకు శాస్త్రీయ ఆరోగ్య అవగాహన కల్పించ డంలో జన విజ్ఞాన వేదిక నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలేరమ్మ ఆలయ ధర్మకర్త మేస్త్రి దొడ్డప్ప, విశ్రాంత విద్యుత్ ఉద్యోగి చంద్రశేఖర్, ఫోటోగ్రాఫర్ నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## విజయ పాల డెయిరీలో హైటెన్షన్.. జనరల్ బాడీపై ఉత్కంఠ

విజయ పాల డెయిరీలో జనరల్ బాడీ సమావేశం




**నంద్యాల:సెప్టెంబర్=29 ప్రజాజ్యోతి** జనరల్ బాడీ సమావేశం నేపథ్యంలో భారీగా పోలీసుల మోహరింపు డెయిరీ ప్రాంగణంలో పకడ్బందీగా పోలీసు బందోబస్తు?ఎలాంటి అవాంఛనీ య ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు సమావేశంలో ఏం జరుగుతుందోనని ఉత్కంఠ?సభ్యులు,డెయిరీ వర్గాల్లో ఆసక్తికర చర్చపరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న పోలీసులు డెయిరీ పరిసరాల్లో అడుగడుగునా పోలీసు నిఘా జనరల్ బాడీలో కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం సమావేశం ప్రశాంతంగా ముగిసేలా పోలీసుల చర్యలు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి.... ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు స్వేంతన్, షహీర్



**గుంతకల్లు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి.... ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు స్వేంతన్, షహీర్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ఎస్ జె పి పాఠశాల నందు మధ్యాహ్న భోజనం ను పరిశీలించడం జరిగింది. అనంతరం భోజనశాలను పరిశీలించి వంట మనషులకి వంట గది ని శుభ్రంగా ఉంచి విద్యార్థు లకు నాణ్యమైన భోజనం అందించాలని హెడ్మాస్టర్ ని మరియు ఫుడ్ ఏజెన్సీ వారిని కోరడం జరిగింది. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు స్వేంతన్ షహీర్ ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు మహేష్, డేవిడ్, చిన్న, రాజశేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సిరివెళ్లలో నాగుపాము కలకలం.. పట్టుకున్న స్నేక్ క్యాచర్ ప్రవీణ్

**నంద్యాల శిరివెళ్ల:సెప్టెంబర్=29 ప్రజా జ్యోతి** నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం గుండంపాడు గ్రామంలోకి చొరబడిన భారీ పామును స్నేక్ క్యాచర్ ప్రవీణ్ అత్యంత చాకచక్యంగా పట్టుకున్నారు. నంద్యాల ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య కుమార్ రెడ్డి, రేంజ్ ఆఫీసర్ మురళీకృష్ణ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగేంద్రల సమాచారంతో ప్రవీణ్ వెంటనే స్పందించి గ్రామానికి చేరుకున్నా రు. జనావాసాల్లో భయాందోళన కలిగి స్తున్న ఆ పామును సురక్షితంగా బంధించ డంతో గ్రామస్తులు ఉపశమనం పొందారు పట్టుకున్న పామును దట్టమైన అటవీ ప్రాంతంలో సురక్షితంగా విడిచిపెట్టనున్న ట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు....





# మిరప సాగులో రైతులు బిజీబిజీ!..

## రైతులు వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా!..
## పంట పొలాల్లో ముమ్మరంగా మిరపమొక్కల సాగుపనుల్లో నిమగ్నం!..







**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** రైతులు వ్యవసాయ పనుల్లోబిజీ బిజీగా ఉన్నారు.మండల పరిధిలోని పలుగ్రామాల్లో గోదావరి వరదలు తగ్గడంతో పంటపొలాలు మిరప మొక్కలనాట్లతో దుక్కులుదున్ని. మిరప సాగుకు అనుకూలమైన సమయం కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. పొలాలను సిద్ధం చేసుకుని ముమ్మరంగా మిరప మొక్కలు నాటే ప్రక్రియను చేపడుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సందడి నెలకొంది. రైతులు ముందుగా పొలాలను దుక్కి దున్ని, భూమిని సాగుకు అనువుగా సిద్ధం చేసుకుంటున్నారు.గత కొన్నిరోజులుగా భారీ వర్షాలు, గోదావరి,శబరి,ఉగ్రరూపం దాల్చడంతో కొంత ఆలస్యం జరిగింది.కొంతమంది రైతులు మిరప నారు కొనుగోలు చేసి, కూలీల సహకారంతో మొక్కలను నాటుతున్నారు. వరుస పద్ధతిలో మొక్కలను నాటుతూ,పంట ఎదుగుదలకు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు,వ్యవసాయ కూలీలు పొలాల్లోనే గడుపుతూ నాట్ల పనులను వేగవంతం చేస్తున్నారు.

**మిరప సాగుపై రైతుల ఆశలు!..**

వరి పంటకు ఈఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆరుతడి పంటలపై ఫోకస్ పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆరుతడి పంటలు వేయాలని సూచించడంతో ఆదిశగా రైతులు వ్యవసాయ పనులకు సన్నద్ధం మౌవుతున్నారు.మిరప పంటకు మార్కెట్‌లో మంచిధర లభిస్తుందనే ఆశతో రైతులు సాగుపై ఆసక్తి చూపుతున్నారు. అయితే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చులు పెరుగుతుండటంతో పెట్టుబడి భారం అధికమవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటదిగుబడి ఆశించిన స్థాయిలో వస్తేనే తమకు గిట్టుబాటు అవుతుందని పేర్కొంటున్నారు.

**తెగుళ్ల నివారణపై ప్రత్యేక దృష్టి!..**

మిరప పంటలో ప్రారంభ దశనుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయ రంగానికి చెందినవారు సూచిస్తున్నారు. మొక్కలకు సరైన పద్ధతిలో నాటడం, నీటితడులు అందించడం, కలుపు మొక్కలను తొలగించడం, తెగుళ్లను ఎప్పటికప్పుడు గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం ద్వారాపంటనుకాపాడుకోవచ్చని చెబుతున్నారు.

**దిగుబడిపై రైతుల ఆశలు!..**

ప్రస్తుతం మిరప మొక్కల నాట్ల ప్రక్రియ ముమ్మరంగా సాగుతుండటంతో రైతులు రానున్న రోజుల్లో పంట ఏ విధంగా ఎదుగుతుందోనని ఆశగా ఎదురుచూస్తున్నారు. వాతావరణం అనుకూలించి, చీడపీడల బెడద లేకుండా పంట చేతికొస్తే మంచిదిగుబడితో పాటుగిట్టుబాటు ధరలభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మొత్తంగా మిరప మొక్కల నాట్లతో పల్లెల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి.రైతుల శ్రమకు తగిన ఫలితం దక్కాలని, మిరప పంట ఆశాజనకమైన దిగుబడిని అందించాలని అన్నదాతలు ఆకాంక్షిస్తున్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లాల. వై ఎస్సార్సీపీ పార్టీ ఇంచార్జీల సమావేశం

**నంద్యాల:సెప్టెంబర్ =29ప్రజాజ్యోతి** ఉమ్మడి కర్నూలు జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం నందు రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి కర్నూలు జిల్లా నియోజకవర్గ వైఎస్సార్సీపీ పార్టీ ఇంచార్జీల సమావేశానికి హాజరు అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల మీద సమీక్షా సమావేశం.....**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో జరిగే కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయతీ,జిల్లా పరిషత్,మండల పరిషత్, సర్పంచ్ ఎన్నికల్లో అన్ని చోట్ల పోటీ చేసి సత్తాచాటుదాం వైఎస్సార్సీపీ పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థులకు నియోజకవర్గ ఇంచార్జీలు అండగా ఉండాలన్నారు ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ చల్లా మధుసూదన్ రెడ్డి ,నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి ,మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ,నంద్యాల జిల్లా పార్టీ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ,కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్ వి మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి ,ఎమ్మెల్సీ ఇసాక్ బాషా ఎమ్మెల్సీ మధుసూదన్ మాజీ మేయర్ బివై రామయ్య బుట్టరేణుక ,ఉమ్మడి కర్నూలు జిల్లా ల మాజీ శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి శిల్పా చక్రపాణి రెడ్డి ,శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ,సాయి ప్రసాద్ రెడ్డి కంగాటి శ్రీదేవి ,యస్ వి విజయ మనోహరి ,హాఫీజ్



ఖాన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ,మణి గాంధీ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి దారా సుధీర్ అహ్మద్ అలీఖాన్ ,ముఖ్య నేతలు పాల్గొన్నారు...

# నాటి ఎడ్లబండి ప్రయాణం!.. నేటితరానికి ఓమధుర జ్ఞాపకం!..

**కనుమరుగౌతున్న నాటి జ్ఞాపకం!..**

**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** గ్రామీణ జీవనానికి ప్రతీకగా నిలిచిన ఎడ్లబండి, నేటితరానికి, కను మరుగవుతున్న సంప్రదాయ రవాణా సాధనం.ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఎడ్లబండి ప్రయాణం నిత్య జీవితంలో విడదీయలేని భాగంగా ఉండేది. ఆధునిక రవాణా సౌకర్యాలు అందుబాటులో లేనిరోజుల్లో ఎడ్లబండే గ్రామీణప్రజలకు ప్రధాన రవాణా సాధనంగా, నిలిచింది. వ్యవసాయ పనుల నుంచి సరుకుల రవాణావరకు ఎడ్లబండిపైఆధారపడేవారు.

**వ్యవసాయానికి వెన్నుదన్నుగా ఎడ్లబండి!..**

పూర్వం రైతులు తమపొలాల్లో పండించిన ధాన్యం, పంట ఉత్పత్తులను ఎడ్లబండ్లపై గ్రామాలకు, మార్కెట్లకు తరలించేవారు. పంట పొలాల్లోకి ఎరువులు,విత్తనాలు తీసుకెళ్లడానికి, పంటకోతల సమయంలో ధాన్యాన్ని ఇంటికి చేర్చడానికి ఎడ్లబండ్లు ఎంతో ఉపయోగపడేవి. గ్రామీణ ప్రాంతాల్లో ఇసుక, కట్టెలు, ఇతర వస్తువుల రవాణాకు కూడా ఎడ్లబండ్లనే వినియోగించే వారు. ప్రస్తుతం రానురాను పరిస్థితుల్లో మార్పు మొదలైంది.

**పల్లె సంస్కృతిలో ప్రత్యేక స్థానం!..**

ఎడ్లబండి ప్రయాణం గ్రామీణ ప్రజలకు ఎంతో ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేది.ఎడ్ల మెడలో కట్టినగంటల శబ్దం,



బండిచక్రాల గలగలలు పల్లెవాతావరణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవి. పండుగలు, పెళ్లిళ్లు, శుభకార్యాల సమయంలో ఎడ్లబండ్ల పై ప్రయాణించడం ఆనాటి ప్రజల జీవనశైలిలో భాగంగా ఉండేది.

**ఆధునికతతో తగ్గిన ఎడ్లబండ్ల వినియోగం!..**

కాలక్రమేణా ట్రాక్టర్లు, లారీలు, ఆటోలు, ఇతర ఆధునిక వాహనాలు అందుబాటులోకి రావడంతో ఎడ్ల బండ్ల వినియోగం క్రమంగా తగ్గిపోయింది.గతంలో ప్రతి గ్రామంలో కనిపించే ఎడ్లబండ్లు నేడు అరుదుగామాత్రమే కనిపిస్తున్నాయి. అయితే కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ వ్యవసాయ పనులకు, స్థానిక రవాణాకు ఎడ్ల బండ్లను ఉపయోగిస్తున్నారు.



**నేటి తరానికి పాతకాలపు జ్ఞాపకం!..**

ఒకప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అండగా నిలిచిన ఎడ్లబండి నేడు పాతకాలపు జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తోంది.పల్లె సంస్కృతి, సంప్రదాయాలు,రైతుల కష్టజీవితాన్ని గుర్తుచేసే ఎడ్లబండి చరిత్రను నేటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఎడ్లబండి కేవలం రవాణా సాధనం మాత్రమే కాదు.ఎడ్లబండి పల్లెజీవనానికి, రైతులశ్రమకు, మన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన చారిత్రక వారసత్వం. ఈ పురాతన 1960 నుండి 1980 వరకు ఒక వెలుగు వెలిగిన ఈ ఎడ్లబండి ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలో తప్ప మరెక్కాడా అరుదుగా దర్శనం ఇస్తుంది....

## ఎన్‌డీఆర్‌ఎఫ్ గాలింపు ఫలితం.. సోకులేరులో మృతదేహం లభ్యం

--సీఐ గోపాలకృష్ణ,ఎస్ఐ నాసిర్ హుస్సేన్ పర్యవేక్షణలో.

**మోతిగూడెం ప్రజాజ్యోతి సెప్టెంబర్ 29 :**సోకులేరు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన యువకుడి మృతదేహం మంగళవారం లభ్యమైంది. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం కొలమూరు గ్రామానికి చెందిన బుంగా బాల వందన్ (పేరు వివరాలు) ఈ నెల 27న చింతూరు మండలం చడలవాడ పంచాయతీ పరిధిలోని తులసిపాక గ్రామ సమీపంలోని సోకులేరు వ్యూ పాయింట్ వద్ద ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయి ప్రవాహంలో కొట్టుకుపోయారు.సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఏఎన్ఎస్ బృందాలు రెండు రోజులుగా సోకులేరు పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం గాలింపు కొనసాగిస్తుండ గా సోకులేరు నదీ ప్రవాహంలో బాల వందన్ మృతదేహం గుర్తించారు. చింతూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. గోపాలకృష్ణ, మోతుగూడెం ఎస్ఐ అబ్దుల్ నాసిర్ హుస్సేన్ సంఘటనా



స్థలంలో ఉండి గాలింపు చర్యలను పర్యవేక్షించారు. వారి పర్యవేక్షణలో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది మృతదేహాన్ని నీటి ప్రవాహం నుంచి వెలికితీశారు.మృతదేహాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## చొప్పెల్ల గ్రామంలో కొత్తపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఏ గజలక్ష్మి ఆదేశాలు సూచనల ప్రకారం అంగన్వాడీల అభినందన ఉత్సవం ఘనంగా నిర్వహణ.



**ఆలమూరు సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):**మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవ మహోత్సవాలు,సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా కొత్తపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఏ గజలక్ష్మి వారి ఆదేశాలు సూచనల ప్రకారం ప్రాజెక్టు పరిధిలోని ఆలమూరు మండలం నర్సిపూడి సెక్టార్ చొప్పెల్ల గ్రామం అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం అంగన్వాడీల అభినందన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి గజలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలు, పిల్లల బరువు,ఎత్తు కొలతలు, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యాన్ని వివరించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు తెలియజేశారు.అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సేవా సంకల్పంలో అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం



**కూనవరం, సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి ):**కూనవరం మండలం పైడిగూడెం కాలనీ అంగన్వాడీ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మోరక సుజాత, సరీయం రాములమ్మలను పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నోముల రామారావు మాట్లాడుతూ.. గర్భిణులకు పౌష్టికాహారం అందించడం, బాలింతలకు సేవలు అందించడం, చిన్నారులు ఆరోగ్యంగా ఎదిగేలా అంగన్వాడీ టీచర్లు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. గీద శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నిస్వార్థంగా సేవలందిస్తున్న వారిని గుర్తించి గౌరవించడమే సేవా సంకల్ప అభియాన్ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు ఆయన స్ఫూర్తితో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ఈ సందర్భంగా పరిశీలించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నోముల సత్యనారాయణ, సోడే వెంకటేశ్వర్లు, మడకం చంద్రయ్య, బీజేపీ కూనవరం మండల అధ్యక్షులు కరక పవన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సోయం సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఏకగ్రీవం.........



**చాగలమర్రి , సెప్టెంబర్ 29 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు చైర్మన్ గా కసినేని ఓబులేసు, ఉపాధ్యక్షులుగా అమీర్, సభ్యులుగా కింగ్ హుస్సేన్, సూరి రమణ, లక్ష్మీనారాయణ రెడ్డి, గౌసియా, అంజనమ్మ, శారద, జ్యోతి, గంగాదేవి తదితరులు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన కసినేని ఓబులేసు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అన్ని రకాలుగా తాను కృషి చేస్తానని , ఈ అవకాశం కల్పించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు , నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు, చాగలమర్రి టిడిపి పట్టణ అధ్యక్షులు మౌలాలి, వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి, టైలర్ భాష, సయ్యద్ బషీర్, బాల దస్తగిరి, పీరయ్య, కింగ్ హుస్సేన్, కలాంబిడి బషీర్, దస్తగిరి, సుద్ధపల్లి వలి, మోహన్, సురేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య సమావేశానికి పులరాజు మాదిగ పిలుపు

**బనగానపల్లె:సెప్టెంబర్=29 ప్రజాజ్యోతి** 30.09.2026వ తేదీన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చర్మ డప్పు పింఛన్ల పోరాట యోధుడు దండ వీరయ్య మాదిగ బనగాన పల్లె టౌన్ నందు ఉన్న ఆంజనేయస్వామి దేవస్థానం నందు రాయల సీమ జిల్లాల నాయకుల కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించడం జరుగును. కావున ఈ యొక్క కార్యక్రమాలకు దళిత మహిళలు డప్పు కళాకారులు చర్మ కళాకారులు మాదిగ ఉద్యోగస్తులు మాదిగ విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమం హాజరై విజయవంతం చేయగలరని ఏపీ ఎమ్మార్పీఎస్ ఉద్యమాభివందనాలతో వేడుకొనుచున్నది.



## ఎస్ఎంసీ ఎన్నికల్లో జనసేన దూకుడు

ఎం పి పి ఎస్ 10 వ. వార్డు పాఠశాల చైర్మన్ గా

హెచ్.వెంకటేష్, వైస్ చైర్మన్ గా చిన్నహేట మల్లయ్య



**హోళగుంద, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండలంలో జరిగిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రభావం చాటుకుంది. జనసేన ఆలూరు ఇన్‌చార్జ్ వెంకప్ప సహకారంతో, హోళగుంద మండల జనసేన కన్వీనర్ అశోక్ ఆధ్వర్యంలో పార్టీ యువ నాయకులు చురుగ్గా వ్యవహరించారు.ఎం పి పి ఎస్ 10 వ వార్డు పాఠశాలలో జరిగిన ఎన్నికల్లో జనసేన మద్దతుతో బరిలో నిలిచిన హిరత్న వెంకటేష్, చిన్నహేట మల్లయ్య బంపర్ మెజారిటీతో ఎస్ఎంసీ చైర్మన్లుగా విజయం సాధించారు. దీంతో జనసేన శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.యువ నాయకత్వానికి తల్లిదండ్రులు, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లభించిన మద్దతుతో ఈ విజయం సాధ్యమైందని జనసేన నాయకులు తెలిపారు. ఎస్ఎంసీ చైర్మన్లుగా ఎన్నికైన హిరత్న వెంకటేష్, చిన్నహేట మల్లయ్యలను పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

## వేడంగి పాఠశాలలో ఏకగ్రీవంగా జరిగిన ఎస్ఎంసీ కమిటీ ఎన్నిక.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 29.** పోడూరు మండలంలోని వేడంగి మెయిన్ ప్రాథమిక మోడల్ పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని యస్ ఎం సి కమిటీకి నిబంధనలను అనుసరించి సభ్యులను ఎన్నికయిన సభ్యులు యస్ ఎం సి కమిటీకి చైర్మన్ గా పోడూరి అనిల్ ను వైస్ చైర్మన్ గా చేగొండి క్రాంతిక ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో ఆప్షన్ మెంబర్ గా కొర్రకూటి హరి నాగ శ్రీనివాసరావు నియమితులయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి పెద్ది రాజు ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు కమిటీ చైర్మన్ ను సభ్యులను అభినందించి పూలమాలలతో సత్కరించారు.

## చొప్పెల్ల గ్రామం తుపాకులగూడెంలో డ్రైనేజీ నిర్మించాలని మహిళల వేడుకోలు.



**ఆలమూరు,సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** ఆలమూరు మండల పరిధిలోని చొప్పెల్ల గ్రామంలోని తుపాకులగూడెం నివాసులు డ్రైనేజీ సౌకర్యం లేక గత ఏడేళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వర్షపు నీరు, మురుగునీరు రోడ్డుపై నిలిచిపోయి కాలువను తలపిస్తోందని తెలిపారు.డ్రైనేజీ సౌకర్యం లేక వాడుక నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో దోమల బెడద, దుర్వాసనతో పాటు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని గూడెం మహిళలు వాపోయారు. తుపాకుల గూడెంలో 286 మీటర్ల పొడవైన సీసీ రోడ్డుకు డ్రైనేజీ నిర్మాణం చేపడతారనే ఉద్దేశంతో రోడ్డును ఆనుకుని ఉన్న తమ ఇళ్ల మెట్లు, ప్రహరీ గోడలను సోమవారం పలువురు నివాసులు స్వచ్ఛందంగా కొంతమేర తొలగించుకున్నారు.స్థానిక కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, చొప్పెల్ల గ్రామ కూటమి నాయకులు, పంచాయతీ అధికారులు స్పందించి తుపాకులగూడెంలో వీలైనంత త్వరగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

## వేడంగి హైస్కూల్ ఎస్ఎంసీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం.

చైర్మన్‌గా కుసుమే సురేష్ వైస్ చైర్మన్‌గా పినిశెట్టి సత్యవతి.




**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 29.** పోడూరు మండలంలోని వేడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని యస్ ఎం సి కమిటీకి అన్ని తరగతులనుండి నిబంధనలను అనుసరించి 15మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికయినసభ్యులు యస్ ఎం సి కమిటీకి చైర్మన్ గా కుసుమే సురేష్ ను, వైస్ చైర్మన్ గా పినిశెట్టి సత్యవతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో ఆప్షన్ మెంబర్ గా విద్యావేత్త బొలిశెట్టి విశ్వేశ్వరరావు నియమితులయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీ రామచంద్రరావు ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు యర్రంశెట్టి పద్మారావు కొండేటి ప్రసాద్ బొలిశెట్టి మంగయ్య నాయుడు కొట్టి రామం బొలిశెట్టి నాగ రమేష్ కొర్రకూటి హరి నల్లి వెంకటేశ్వరరావు ఎడ్ల ప్రసాద్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొట్టి భాస్కరరావు కమిటీ చైర్మన్ ను సభ్యులను అభినందించి పూలమాలలతో సత్కరించారు. ఉపాధ్యాయుల తోడ్పాటు స్థానిక నాయకుల పెద్దల సహకారంతో పాఠశాల విద్యాప్రగతికి అభివృద్ధికి కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులను వారు కోరారు.

# సమయ పాలన పాటించని... రెవిన్యూ అధికారులు

ఉదయం 10:50 గంటల కూడా కార్యాలయానికి రాని అధికారులు

ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్న రెవెన్యూ అధికారులు

అధికారుల రాకపోకలపై అసహనం వ్యక్తం ప్రజలు








**దువ్వూరు,సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి )** మండలంలోనే అత్యంత కీలకమైన తహసీల్దార్ మండలంలో కార్యాలయంలో మంగళవారం ఉదయం 10:50 గంటలు దాటిన ప్రధాన అధికారులు ఎవరూ సీట్లలో లేరు. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్,రి సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఎవరూ రాలేదు. కార్యాలయంలో కేవలం ఎఎస్ఓ,టైపిస్ట్ లు మాత్రమే ఉన్నారు. తమ పనుల నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన సామాన్య ప్రజలు అధికారుల కోసం గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు.కొంతమంది అధికారులు సమయపాలనా పాటించడం లేదని వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ ఉద్యోగులు 10–30 నిమిషాలకు అధికారులు రావాల్సిన ఉంటుంది. సమయం 10:50 దాటినా కూడా అధికారులు కార్యాలయానికి రాకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి.అధికారులు సమయానికి రాకపోవడంతో ప్రజలు అధికారుల కోసం వేచి చూసి చూసి విసుగ్గ చెందుతున్నారు.దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకొంటారా.. లేదా ప్రభుత్వ ఉద్యోగులే కదా అని వదిలి వేస్తారా.. అనే దానిపై వేచి చూడాలి.దాదాపు గత నాలుగు ఏళ్ళ నుంచి కార్యాలయానికి అటెండర్ లేకపోవడం గమనార్హం.



# అక్టోబర్ 1 నుండి 5 వరకు జరిగే సిపిఎం మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

ఐద్వా కూనవరం మండల కమిటీ పిలుపు





**కూనవరం సెప్టెంబర్ 29. ప్రజా జ్యోతి** పోలవరం ముంపు మండలాలైన వి.ఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక ప్రాంతాల నిర్వాసితుల సమస్యల పరిష్కారం కొరకు అక్టోబర్ 1నుండి 5 వరకు సీపీఎం పోలవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'మోటార్ సైకిల్ యాత్ర ను ముంపు ప్రాంత ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కూనవరం మండల కమిటీ పిలుపునిచ్చింది. మంగళవారం కూనవరం మండల పరిధిలోని ముల్లూరు, రేగులపాడు గ్రామాల్లో ఐద్వా నాయకురాళ్లు మడకం నాగమణి బుచ్చమ్మల ఆధ్వర్యంలో విస్తృత ప్రచార సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఐద్వా నాయకురాళ్లు మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు పేరుతో ఏళ్ల తరబడి విలీన మండలాల నిర్వాసితులను పాలకులు, అధికారులు తీవ్ర అన్యాయానికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.41.15 మీటర్ల కటాఫ్ ఎత్తు నెపంతో నిర్వాసితులకు అరకొర పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. 45.75 మీటర్ల ఎత్తు వరకు ముంపునకు గురయ్యే ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి ఒకేసారి పూర్తి స్థాయి ఆర్ ఆ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలి. లిగతం లో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రూ. 10 లక్షల పరిహారాన్ని తక్షణమే చెల్లించాలి. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులకు ప్రత్యేక కుటుంబంగా గుర్తించి ప్యాకేజీ వర్తింపజేయాలి" అని వారు డిమాండ్ చేశారు.ముంపు మండలాల్లో కనీస మౌలిక వసతులు కరువయ్యాయని, రోడ్లు, వైద్యం, విద్యుత్, తాగునీరు లేక మహిళలు, గర్భిణులు, బిడ్డలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు తక్షణమే హక్కు పత్రాలు (పట్టాలు) ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టడానికి, అధికారుల్లో చలనం తేవడానికి అక్టోబర్ 1 నుండి 5 వరకు 5 రోజుల పాటు ఐదు మండలాల్లో సాగే ఈ బైక్ యాత్రను జయప్రదం చేయాలని, ఈ పోరాటంలో మహిళలందరూ ముందు వరుసలో నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఐద్వా స్థానిక నాయకురాళ్లు, బొడ్డు. కాంతమ్మ, శీలం. రాములమ్మ, బొగ్గా. సుబ్బమ్మ, సవలం. సీతమ్మ, కవిత,మహిళలు, ముంపు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), కూనవరం మండల కమిటీ

# ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్షం








జాబ్‌మేళా సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి......

**చాగలమర్రి, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి న్యూస్);** నిరుద్యోగులైన యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి అధికారి సోమశివారెడ్డి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీశాంత్ రెడ్డిలు తెలియజేసారు. మంగళవారం చాగలమర్రి పట్టణములోని శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చిన్నపాటి ఉద్యోగాలని ఆలోచించకుండా వివిధ కంపెనీలలో ఉద్యోగాల్లో చేరితే నైపుణ్యం అనుభవాలతో ఉన్నత స్థాయికి చేరుకొనే అవకాశం ఉంటుందన్నారు.ఈ జాబ్ మేళాకు 130 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని వారిలో పది కంపెనీలలో 51 మందిని ఎంపిక చేశామన్నారు.అలాగే దీంతో పాటు ప్రస్తుతం కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎఐ ఇంటర్వ్యూలు నిర్వహించి ఉపాధి అవకాశాలకు కృషి చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాబ్స్ మేనేజర్ షేక్ షాజహా బీబీ,పరిపాలన అధికారి ప్రభాకర్ రెడ్డి ప్రిన్సిపాల్ షాబుద్దీన్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది రేవతి,రామాంజనేయులు మాధవ కృష్ణయ్య కళాశాల కరస్పాండెంట్ రఘురామ్ కార్యదర్శి పుల్లారెడ్డి కమిటీ సభ్యులు సత్యనారాయణ శేషయ్య సాగర్ వివిధ కంపెనీల హెచ్ ఆర్ లు తదితరులు పాల్గొన్నారు.

## తడిచెత్త,పొడిచెత్త పై అవగాహన అవసరం......

అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ.......



**చాగలమర్రి సెప్టెంబర్ 29( ప్రజాజ్యోతి న్యూస్) ;** తడి,పొడి చెత్తపై ప్రతి ఒక్కరికి అవగాహన ఎంతో అవసరం అని ఎంపీడీఓ తాహీర్‌హుసేన్ అన్నారు. మంగళవారం చాగలమర్రి పట్టణములోని ఎంపీడీఓ కార్యాలయ సమీపంలోని కుంచెపురి ఎరుకల కాలనీలో స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శబియా బేగం ఆధ్వర్యంలో బిన్‌బ్యాగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటి వెళ్లి మహిళలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఇంటిలో తడి చెత్తను పొడి చెత్తను వేరుగా ఉంచితే ప్రతి రోజు హరితరాయబారులు తడి చెత్తను సేకరిస్తారని,అలాగే పొడి చెత్తను ఇంటిలో సంచిలో ఉంచాలని దానిని వారానికి ఒక్క సారి సేకరించి వర్మి కంపోస్ట్ కేంద్రాలలో వర్మీ తయారు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ప్రజలందరూ ఇందుకు సహకరించాలని, తద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, డంపింగ్ యార్డులో కంపోస్టు తయారీ తేలికవుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, సుజాత, భరత్, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుపు కిక్స్‌తో గోల్డ్ మెడల్.. రాష్ట్రస్థాయి పోటీలకు రాచేపల్లి మనోజ్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** తాడిపత్రిలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీల్లో పామిడి పట్టణానికి చెందిన రాచేపల్లి మనోజ్ సత్తా చాటాడు. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి అయిన మనోజ్, బ్రూస్లీ తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. అండర్-14 బాలుర 21 కేజీల లోపు విభాగంలో ప్రత్యర్థులపై మెరుపు వేగంతో కిక్స్ చేస్తూ బంగారు పతకం సాధించాడు. దీంతో ఈ నెల 12 నుంచి 15 వరకు తాడిపత్రిలో జరిగే 70వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యాడు. మనోజ్ మరియు కోచ్ తలారి తులసీరామ్ ను పామిడి శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎండి సంతోష్ రెడ్డి అభినందించారు.

## ఎస్ ఎం సి చైర్మన్‌గా బకాడీ వీరేష్ ఏకగ్రీవ ఎన్నిక



**హోళగుంద, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్ -** హోళగుందలోని ఎం పి పి కన్నడ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సర్వసభ్యుల సమావేశంలో బకాడీ వీరేష్‌ను ఎస్ ఎం సి చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా ఎన్నికైన బకాడీ వీరేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి చైర్మన్‌గా ఎన్నుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ఎస్ ఎం సి సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి, మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దల సహకారం తీసుకుని ముందుకు సాగుతానని బకాడీ వీరేష్ పేర్కొన్నారు. చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన విద్యా కమిటీ ఎన్నికలు



**కుక్కునూరు, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 29 :** కుకునూరు మండల పరిధిలో ఉన్న 65 పాఠశాలల్లో ప్రశాంతంగా విద్యా కమిటీ ఎన్నికలు జరిగాయని మండల విద్యా శాఖ అధికారులు ధనలక్ష్మి,గిరి భగవాన్ దాస్ తెలిపారు.పోలీసుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయటం జరిగిందని,మండల పరిధిలోని మొత్తం 65 ప్రభుత్వ పాఠశాలల్లో నిబంధనల మేరకు ఎన్నికల ప్రక్రియను అధికారులు నిర్వహించారు.విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులు ఎన్నికల్లో పాల్గొని తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.ఎన్నికల సందర్భంగా ఆయా పాఠశాలల వద్ద పోలీసు అధికారులు సహకారం తో బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షించారు.మండల విద్యాశాఖ అధికారులు,గిరి భగవాన్ దాస్,ధనలక్ష్మి,ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు,సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల సురేష్,ఎస్సై రాజారెడ్డి పోలీస్ సిబ్బంది సమన్వయంతో ఎన్నికల నిర్వహణను ప్రత్యేక అధికారులను ఏర్పాటుచేసి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఎన్నిక పూర్తి చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసీ ఎన్నికలు ......

- రెండు పాఠశాలల వద్ద గందరగోళం.......

**చాగలమర్రి జిల్లా పరిషత్ విద్యాకమిటీ చైర్మన్,వైస్ చైర్మన్‌లతో టిడిపి నాయకులు........**



**చాగలమర్రి సెప్టెంబర్ 29( ప్రజాజ్యోతి న్యూస్);** మండల వ్యాప్తంగా పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా ముగిసాయి. మండల వ్యాప్తంగా 47 ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాల లలో 45 పాఠశాలలో టిడిపి వర్గీయులు చైర్మన్లు, వైస్ చైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికల్లో టిడిపి లోని ఇరువర్గాలు పోటిపడటంతో కొద్ది సేపు గందరగోళం నెలకొంది. దీంతో పోలీసులు టిడిపి లోని ఇరువర్గాలతో చర్చించి చెరో ఒక సంవత్సరం చైర్మన్,వైస్ చైర్మన్లుగా ఉండేలా ఒప్పందం కుదిర్చారు. అలాగే మండలం లోని జ్ఞానాపురం ప్రాథమిక పాఠశాలలో టిడిపి,వైసీపీ వర్గీయులు పోటాపోటీగా తామంటే తామని చైర్మన్ కోసం పోటీ పడటంతో పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలకు సర్దిచెప్పి చెరొక సంవత్సరం చైర్మన్,వైస్ చైర్మన్‌గా ఉండేలా ఒప్పించి ఎన్నిక ముగిసేలా చర్యలు చేపట్టారు. మండలం లోని అన్ని గ్రామాల్లో టిడిపి వర్గీయులు ఏకగ్రీవం చేసుకోగా కాని నగళ్ళపాడు గ్రామంలో వైసీపీ మద్దతు దారులు చైర్మన్‌గా,వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం.ఈ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ రాజారెడ్డి పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల:సెప్టెంబర్=29 ప్రజాజ్యోతి** గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం అన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలం తరిగోపుల గ్రామం, కొత్తపల్లి మండలం ఎం. లింగాపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. తరిగోపుల గ్రామంలో రెండు సిమెంట్ రోడ్లు, రెండు రక్షణ గోడలు రూ. 20 లక్షలతో పూర్తి చేసిన పనులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. తరిగోపుల గ్రామానికి మినరల్ వాటర్ ఫ్లాంట్, అదనంగా సిమెంట్ రోడ్లు కూడా కొత్తగా మంజూరు చేస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గ్రామస్థులకు హామీ ఇచ్చారు. తరిగోపులలో మాజీ జడ్పీటీసీ, టీడీపీ సీనియర్ నాయకులు నాగేశ్వరావు, పి ఆర్ డి ఈ సుధాకర్ బాబు, ఏ ఈ బసిర్, ఎంపీడీఓ గోపినాథ్, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ వెంకటరమణ, పారుమంచాల కరుణాకర్ రెడ్డి, శివ చంద్రుడు, బాలస్వామి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.అలాగే కొత్తపల్లి మండలం ఎం. లింగాపురం గ్రామంలో ఎంపీ నిధులు రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ఫ్లాంట్ ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛమైన తాగు నీరు అందుంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. మండల కేంద్రం కొత్తపల్లి గ్రామంలోని పురాతన తాండవ మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కామన్ గుడ్ ఫండ్ ద్వారా నిధుల విడుదలకు కృషి చేస్తానని, దేవాదాయ శాఖ అధికారుల సహకారంతో తాండవ మల్లేశ్వర స్వామి ఆలయ జీర్నోద్దారణ పనులకు అన్ని విధాలుగా సహకరిస్తానని గ్రామ పెద్దలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీడీఓ మేరి, డిప్యూటీ తహసీల్దార్ అరుణ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ జుబేర్, ఎం. లింగాపురం చిన్న. పుల్లారెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ మహేష్ నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి నరాల శ్రీనాథ్ రెడ్డి, శివారెడ్డి, రామచంద్రారెడ్డి, మినరల్ వాటర్ కాంట్రాక్టర్ జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హొళగుంద జెడ్పీ హైస్కూల్‌లో ఎస్ఎంసీ ఎన్నికలు ఏకగ్రీవం







### 19 మంది సభ్యులు ఏకగ్రీవ ఎన్నిక..
### చైర్మన్‌గా ఎస్.షబ్బీర్ సాహెబ్,
### వైస్ చైర్మన్‌గా బి.శారదమ్మ

**హొళగుంద, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి న్యూస్ -** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హొళగుందలో పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా జరిగాయి. మొత్తం 19 మంది ఎస్ఎంసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, కమిటీ చైర్మన్‌గా ఎస్. షబ్బీర్ సాహెబ్, వైస్ చైర్మన్‌గా బి. శారదమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ సభ్యులు పాఠశాల అభివృద్ధిలో చురుకైన భాగస్వాములు కావాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి ప్రణాళికల అమలు, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాల్లో కమిటీ కీలక పాత్ర పోషించాలని తెలిపారు.అలాగే విద్యార్థులు పాఠశాల మానివేయకుండా చూడటం, డ్రాప్‌అవుట్‌ను నివారించడం, విద్యార్థుల క్రమం తప్పకుండా హాజరుపై తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, సంబంధిత సంఘాల ప్రతినిధులు పాల్గొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించారు. నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.

## తుఫాన్‌తో నష్టపోయిన భూములకు పరిహారం ఇవ్వాలి

### సీపీఎం నాయకుల డిమాండ్



**కూనవరం : సెప్టెంబర్ 29. ప్రజా జ్యోతి** తుఫాన్, భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ధర్మేంద్ర కు వినతిపత్రం అందజేశారు.నష్టపోయిన భూములు, పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్రంగా అంచనా వేయాలని కోరారు.మిరప, మినుములు, పెసర, నువ్వులు వేసిన రైతులు భారీగా తూఫాన్ వల్ల నష్టపోయారని అన్నారు తుఫాన్ ప్రభావంతో పలు ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో పంటలు నీటమునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. రైతులు పెట్టుబడులు కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎకరాకు తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. పంటల బీమా ఉన్నా లేకపోయినా నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికారులు వెంటనే గ్రామాల్లో పర్యటించి పంట నష్టం, భూముల నష్టాన్ని నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని, పరిహారం చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేయాలని సీపీఎం నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు,సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, తెల్లం తమ్మయ్య, వేణు, జగన్, పవన్ తదితరులు పాల్గొన్నారు

## విరుపాపురం హైస్కూల్ ఎస్ఎంసీకి ఏకగ్రీవంగా నూతన కమిటీ

**చైర్మన్‌గా బసవరాజు.. వైస్ చైర్మన్‌గా జయలక్ష్మి**




**కర్నులు జిల్లా: సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)** హాలహర్వి మండలంలోని విరుపాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026--28 కాలానికి పాఠశాల విద్యా కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన నిబంధనల మేరకు నిర్వహించిన ఎన్నికల్లో తల్లిదండ్రులు ఏకగ్రీవంగా చైర్మన్‌గా బసవరాజును, వైస్ చైర్మన్‌గా జయలక్ష్మిని ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పాఠశాల సిబ్బంది శాలువాలు, పూలహారాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్ఎంసీ తొలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బసవరాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తరగతి గదుల్లో ఫ్యాన్ల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామాంజనేయ, గాధిలింగప్ప, నాగరాజు, ధనలక్ష్మి, శైలజ, హరిత, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధన కోసం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, సౌత్ కోస్ట్ రైల్వే మజ్దూర్ యూనియన్ నిరసన



**గుంతకల్లు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**కార్మికుల హక్కుల సాధన కోసం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, సౌత్ కోస్ట్ రైల్వే మజ్దూర్ యూనియన్ అన్ని డివిజన్ కు చెందిన డివిజనల్ ఆఫీస్-బేరర్లు, బ్రాంచ్ సెక్రటరీలు మరియు ఆఫీస్-బేరర్లందరూ మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో గుంతకల్లు రైల్వే స్టేషన్ ఎదురుగ నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించారు.ప్రధాన డిమాండ్లు మరియు తీసుకువెళ్లే బాధ్యతను సిబ్బంది నుండి ఉపసంహరించాలి. పని గంటలను 10 గంటలకు పరిమితం చేయాలి.మరియు సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలి. గస్తీ పరిధిని 12 కిలోమీటర్లకు పరిమితం చేయాలి. అప్పగించిన డ్రెయిన్ శుభ్రపరచడం, చెట్లు నరకడం తదితర అదనపు విధులను ఉపసంహరిం చాలి. మరియు ఇతర సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలి.ను ఎటువంటి ఆలస్యం లేకుండా విడుదల చేయాలి. పెండింగ్‌లో ఉన్న మొత్తాలను వెంటనే చెల్లించాలి. రాత్రి గస్తీ విధులకు ఇద్దరు నియమించాలి. కోసం దరఖాస్తు చేసుకున్న మహిళా ఉద్యోగులకు, ముఖ్యంగా తదితరులకు ఉత్తర్వులు జారీ చేయాలి. అన్ని విభాగాలలోనిను వికేంద్రీకరించాలి. మరియు అందించాలి.జోనల్ విభజన వల్ల ప్రభావితమైన సిబ్బంది అందరికీ ఇవ్వాలి. మరియు ఇతర విభాగాలలో సిబ్బందికి జరుగుతున్న తరచు బదిలీలను నిలిపివేయాలి. అర్హులైన సిబ్బంది అందరికీ అవకాశాలు కల్పించి, పెండింగ్‌లో ఉన్న పరీక్షలను పూర్తి చేయాలి. సిబ్బంది పదోన్నతుల కోసం ప్రతి నెలా జడీ పరీక్షలు నిర్వహించాలి. పరీక్షలను ఆలస్యం లేకుండా నిర్వహించాలి. మరియు ఇతర విభాగాలలో అవకాశాలు కల్పించాలి.తగినంత సిబ్బందిని నియమించాలి. అన్ని విభాగాలలోని ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలి. కొత్త అనుగుణంగా కొత్త పోస్టులను సృష్టించాలి. పై ఉన్న 7,000/- గరిష్ట పరిమితిని తొలగించి, వాస్తవ వేతనాల ఆధారంగా చెల్లించాలి. రైల్వే ఉద్యోగుల చట్టబద్ధమైన హక్కులు, భద్రత, సంక్షేమం మరియు మెరుగైన పని పరిస్థితుల కోసం మనమందరం ఐక్యంగా గళం విప్పుదా అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్విని, ప్రెసిడెంట్ శర్మ, కోశాధికారి రాజశేఖర్, బ్రాంచ్ కార్యదర్శులు ఎస్ ఎం భాష, జీవన్ బాబు, మేఘ శ్యామ్, రాజకుమార్ పాల్గొన్నారు.

## పోడూరులో వి అర్ ఎ ల వంటా వార్పు



**పోడూరు. ప్రజాజ్యోతి. సెప్టెంబర్19.** పోడూరు మండలం లోని వి అర్ ఎ ల నిరసన ప్రదర్శన కొనసాగుతూ నేటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వి అర్ ఏ లు మంగళ వారం వంట వార్పు కార్యక్రమం చేపట్టి అక్కడకు వచ్చినవారికి నిరసనలో పాల్గొంటున్న వి అర్ ఎ లకు భోజనాలు పెట్టారు. ఈ కార్యక్రమం కు వి అర్ ఎ ల సంఘం అధ్యక్షులుబి ప్రకాశరావు ఉపాధ్యక్షులు కె సూర్యనారాయణ ఆధ్వర్యం వహించారు.

# చైర్మన్,వైస్ చైర్మన్లు,వీరే!..








**మనవర రామచంద్రాపురంలో!..**

**పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్. ఎమ్. సి )ఎన్నికలు!..**

**వరరామచంద్రాపురం,సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామచంద్రాపురం, మండలం, సున్నంవారిగూడెం ఆశ్రమ పాఠశాలలో ఎస్.ఎమ్.సి పోలవరం జిల్లా, వి ఆర్ పురం మండలంలో సున్నం వారిగూడెం ఆశ్రమపాఠశాలలో మంగళవారం పాఠశాల నిర్వహణలో భాగంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు నిర్వహించారు.పాఠశాల ఆవరణలో జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైదా కన్నారావు, నూతనంగా ఎన్నికైన చైర్మన్ కారం రమణ, వైస్ చైర్మన్ మొసలి ప్రశాంత్, కమిటీ సభ్యులను పుష్ప గుచ్చాలతో, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులకు వార్డెన్ బొగ్గ వీరభద్రయ్య, భోజనాలు ఏర్పాటు చేసారు.

**సోములగూడెం పాఠశాల ఎస్.ఎమ్.సి ఎన్నికల్లో!..**

ప్రజాస్వామ్య బద్ధంగా పారదర్శకంగా నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ప్రధానోపాధ్యాయులు పుల్లగుమ్మి మురళీ మనోహర్ వ్యవహరించారు. చైర్మన్ కారం రమాదేవి వైస్ చైర్మన్ బంధం రాజు, ఎన్నికయ్యరు. చింతరేగుపల్లి, పాఠశాల ఎస్.ఎమ్.సి, ఎన్నికల్లో!.. చైర్మన్ బొడ్డు నవీన్ వైస్ చైర్మన్ కోట్ల పుష్పలత ఎన్నికయ్యారు.

**అడవివెంకన్న గూడెంలో!..**

స్కూల్ ప్రధానోపాధ్యాయులు కారం వెంకన్నబాబు, పర్యవేక్షణలో ఎస్.ఎమ్.సి,ఎన్నికలు నిర్వహించబడ్డాయి. చైర్మన్ కుంజా సుధీర్ వైస్ పైదా సింధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**రేఖపల్లి ప్రభుత్వ పాఠశాల ఎస్.ఎమ్.సి,ఎన్నికల్లో!..**

రేఖపల్లి ప్రాథమిక పాఠశాల ఎస్.ఎమ్.సి,ఎన్నికల జరిగాయి. చైర్మన్ గా వీర్ల శ్రీనివాసరావు,ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ లు, మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో విద్యార్థినీ, విద్యార్థులు, చదువు వసతుల విషయంలో అన్నీ సమన్వయంతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయుల సహకారంతో



పాఠశాల అభివృద్ధిలో విద్యాభివృద్ధికి సేవలు అందిస్తామని వారి వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల,తల్లిదండ్రులు పాఠశాల విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో విద్యా కమిటీ ఎన్నికల ఏకగ్రీవం

**కూటమి మద్దతుదారుల ఘన విజయం!**

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో, 'ఇది మంచి ప్రభుత్వం' లక్ష్యానికి అనుగుణంగా గొల్లప్రోలులో విద్యా రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా గొల్లప్రోలులోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో కూటమి మద్దతుదారులు ఘన విజయం సాధించారు. జనసేన మరియు తెలుగుదేశం పార్టీల అగ్ర నాయకత్వం కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా, ఇరు పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తల సమన్వయంతో కమిటీలను ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఈ విద్యా కమిటీల ఏర్పాటు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన మెరుగుపడుతుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని స్థానిక కూటమి నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

**జనసేన పార్టీ కైవసం చేసుకున్న పాఠశాలలు**

జడ్పీ గర్ల్స్ హై స్కూల్ మామిడాల మురారి కృష్ణ (చైర్మన్), పి. కృష్ణవేణి (వైస్ చైర్మన్)మెయిన్ రోడ్ స్కూల్ పడాల సూర్య



వెంకటేష్ (చైర్మన్), బోధపాటి మరియా (వైస్ చైర్మన్) సూరంపేట స్కూల్ రిలే కనక లక్ష్మి (చైర్మన్), గొల్లపల్లి కొండబాబు (వైస్ చైర్మన్) కర్ణంగారి తోట స్కూల్ కొర్ల బుజ్జమ్మ (చైర్మన్), కొర్ని సూర్య లక్ష్మి (వైస్ చైర్మన్) గాంధీనగర్ స్కూల్ విత్తనాల నూక రత్నం (చైర్మన్), గొల్లపల్లి వరహాలు (వైస్ చైర్మన్) నంబర్ 2 స్కూల్ (అజ్జనపేట) గాతాడ అపర్ణ (చైర్మన్), బత్తిన భవాని (వైస్ చైర్మన్)

**తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకున్న పాఠశాలలు**

ఇ.బి.సి. కాలనీ స్కూల్ గింజాల పద్మ (చైర్మన్), వెలుగుల




వరలక్ష్మి వైస్ చైర్మన్) ఎస్.పి.ఎల్. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల అనిశెట్టి కృష్ణార్జున చైర్మన్, గోపి అమ్మాజీ వైస్ చైర్మన్ ఉమాంబ స్కూల్ చేదులూరి సూర్యప్రకాష్ (చైర్మన్), పున్నం వరలక్ష్మి (వైస్ చైర్మన్) నల్లం అచ్చియ్యమ్మ స్కూల్ శ్రీ వి.వి. సత్యనారాయణ చైర్మన్, కూన లక్ష్మి వైస్ చైర్మన్ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు మరియు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వీరికి స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కర్నూలు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి,గ్రామ సీనియర్ నాయకులు బి.ఆర్.వీరభద్ర గౌడ అధ్యక్షతన గ్రామ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ

**కౌతాళం, సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** మంత్రాలయంలో తిరుగులేని ప్రజా నాయకుడు వై.బాల నాగిరెడ్డి ఆదేశాల మేరకు బదినేహాల్ గ్రామంలో వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ప్రదీప్ రెడ్డి, బి.ఆర్.వీరభద్ర గౌడ,మాజీ సర్పంచ్ ప్రసన్న గౌడ మంగళవారం రోజున వైసీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులను అందించారు.అనంతరం వై.ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సారధ్యంలో ప్రతి కమిటీ సభ్యుడు పేదలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు మా దృష్టికి గ్రామ పెద్దల దృష్టికి తీసుకోరావాలని సూచించారు.ఇక రాష్ట్రంలో వచ్చే అన్ని ఎన్నికలు జగన్మోహన్ రెడ్డికి, మంత్రాలయంలో బాల నాగిరెడ్డికి ప్రజలు బ్రహ్మ రథం పెట్టి విజయం అందిస్తారాని తెలిపారు.ఈ మాట ఎందుకంటే కూటమి వాళ్లు చెప్పేది ఎక్కువ చేసింది తక్కువ.కానీ మన జగన్మోహన్ రెడ్డి చెప్పింది చెప్పినట్లుగా రాజన్న బిడ్డగా



ఇవ్వడమే తెలుసు.జగన్మోహన్ రెడ్డి చేసే పాదయాత్రలో ప్రతి సైనికుడు ముందుంటాడు ఆపేది ఎవడో చూద్దాం అన్నారు.అత్రి గౌడ ప్రతి ఒక్కరితో సాన్నిహితంగా ఉండే వారని ఆయన లేని లోటు తిరనిది,మామ స్థానంలో నేనుండి ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని చెప్పారు.మన ముందున్న స్థానిక ఎన్నికల్లో అందరు కలిసి బదినేహాల్ గ్రామంలో



తిరుగులేని మెజార్టీ సాధించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.వి.వెంకట రామి రెడ్డి,విశ్వనాథ రెడ్డి, ఉమాకాంత రెడ్డి,వెంకట రెడ్డి,మూదుక రెడ్డి,లక్ష్మీ కాంత,శివప్ప స్వామి, మౌలా,ప్రజలు,కార్యకర్తలు, అభిమానులు,ఇతర గ్రామల నాయకులు,కార్యకర్తలు,అత్రి గౌడ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**రేపల్లెలో ఎస్పీ ఉమామహేశ్వర్ ముందస్తు పరిశీలన**

**బాపట్ల సెప్టెంబరు 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 1న రేపల్లెలో నిర్వహించనున్న 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో పోలీసులు ముందస్తు భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించారు.జిల్లా కలెక్టర్ డా. వినోద్కుమార్ వాసుదేవ ఐఏఎస్, ఎస్ఎస్జీ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి ఎస్పీ రేపల్లెలో పర్యటించి సీఎం పర్యటనకు సంబంధించిన ప్రాంతాలను పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలోని హెలిప్యాడ్, ప్రజా వేదిక, పార్టీ క్యాడర్ సమావేశం జరిగే ప్రదేశాలతో పాటు సీఎం వెళ్లనున్న మార్గాలను పరిశీలించారు.అలాగే పెన్షన్ లబ్ధిదారుడి నివాసానికి వెళ్లే మార్గం, వీవీఐపీ, ప్రజలు, పార్టీ క్యాడర్ వాహనాల పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. హెలిప్యాడ్ వద్ద పటిష్టమైన బ్యారికేడింగ్, కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సీఎం కాన్వాయ్ మార్గంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో చీరాల, ఏఆర్ డీఎస్పీలు అబ్దుల్ అజీజ్, కృష్ణంరాజు, ఎస్బీ ఇన్స్పెక్టర్ నారాయణ, ఎస్ఎస్జీ, పోలీసు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందచేసిన ఆచంట ఎమ్మెల్యే పితాని.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 29.** వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన ఆచంట నియోజకవర్గానికి చెందిన 99 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంజూరైన రూ.54 లక్షల79వేల 395/- విలువైన చెక్కులను మాజీ మంత్రి, ఆచంట శాసనసభ్యులు శ్రీ పితాని సత్యనారాయణ గారు కొమ్ము చిక్కాల కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ కూటమికి చెందిన మండల, గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తొమ్మిది నెలల శిక్షణ పూర్తి - కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్

**అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాలి**

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



**విజయనగరం సెప్టెంబరు 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోలీసు విధుల్లో ప్రజల పట్ల మర్యాదగా ఉంటూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించాలని కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న కానిస్టేబుళ్లకు సూచించారు. విజయనగరం పోలీసు శిక్షణ కేంద్రంలో తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 198 మంది ఏపీఎస్పీ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ మంగళవారం నిర్వహించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్తో పాటు జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ పరేడ్ను పరిశీలించారు. శిక్షణలో సాధించిన క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, ఆయుధ వినియోగ నైపుణ్యాలను కానిస్టేబుళ్లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీసింగ్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరాల నియంత్రణపై శిక్షణలో ప్రత్యేక అవగాహన కల్పించినట్లు తెలిపారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన జోలాపురం దేవానాయుడు బెస్ట్ ఆల్రౌండర్గా, షేక్ ఫక్రూద్దీన్ బెస్ట్ ఔట్డోర్గా, తనిగుండ్ల చంద్రశేఖర్రెడ్డి బెస్ట్ ఫైరర్గా నిలిచారు. వారికి మంత్రి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాబ్మేళాలో 79 మందికి ఉద్యోగాలు



**బాపట్ల సెప్టెంబరు 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జాబ్మేళా నిర్వహించారు. 23 కంపెనీల ప్రతినిధులు హాజరైన ఈ మేళాకు 231 మంది యువత పాల్గొనగా, వివిధ ఉద్యోగాలకు 79 మంది ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి. రాఘవయ్య మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని జాబ్మేళాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ టౌన్ ప్రెసిడెంట్ ఎం. ఆండ్రియా, బాపట్ల జిల్లా టౌన్ సెక్రటరీ ఆఫ్రిద్దీన్, బాపట్ల నియోజకవర్గ టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం. మాధవి, యంగ్ ప్రొఫెషనల్ అధికారి హారిక సౌగంధి, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు



**వేలేరుపాడు : 29 సెప్టెంబర్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ ( శివరామ్ )**మంగళవారం రోజున వేలేరుపాడు మండల వ్యాప్తంగా ఉన్న 54 పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి, ముఖ్యంగా వేలేరుపాడులోని ఉన్నత పాఠశాల లో, మరియు శివకాశీపురం ఆశ్రమ పాఠశాల, భూదేవిపేట కస్తూర్భా ,కోయిదా లంకపాకల ఉన్నత పాఠశాల,అప్పర్ ప్రైమరి స్కూల్స్ అయిన వసంతవాడ, రామ వరం, కన్నాయిగుట్ట మొదలైన పాఠశాలలో ఎన్నికలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమక్షంలో ప్రశాంతంగా ముగిసాయి, వేలేరు పాడు ఉన్నత పాఠశాల చైర్మన్ గా ఎండీ, నయీమ్, వైస్ చైర్మన్గా కంపా శ్రీదేవి ఎన్నికయ్యారు.

## పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పరిశీలన రైతులకు ఉద్యానశాఖ సూచనలు




**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా దెబ్బతిన్న ఉద్యాన పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా పంట నష్టాన్ని అంచనా వేస్తూ రైతులకు పంట సంరక్షణపై పలు సూచనలు అందిస్తున్నారు.వులవకాయల గణపతి (పచ్చిమిర్చి 0.50 ఎకరాలు), ఒరుగంటి చక్రధర్ (బంతిపూలు 0.20 ఎకరాలు), ఒరుగంటి చక్రధర్యుడు (కాలీఫ్లవర్ 0.70 ఎకరాలు) పంట నష్టాలను ఇప్పటికే పరిశీలించి, అవసరమైన పత్రాలను సేకరించినట్లు ఉద్యానశాఖ అధికారులు తెలిపారు.మంగళవారం ఉద్యానశాఖ అధికారి పిఠాపురం పరిధిలోని చందుర్తి, తాటిపర్తి, చేబ్రోలు గ్రామాల్లో పర్యటించి మిర్చి రైతులతో మాట్లాడి పంటల పరిస్థితిని పరిశీలించారు.పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని, పందిళ్లను బలోపేతం చేయాలని, పంటలను సకాలంలో కోత కోసి మార్కెటింగ్ చేసుకోవాలని రైతులకు సూచించారు.వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉద్యానశాఖ అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పంటలను పర్యవేక్షిస్తూ నష్ట వివరాలను నమోదు చేస్తున్నారని, రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, సహకారం అందిస్తున్నామని ఉద్యానశాఖ అధికారి వెల్లడించారు.

## ఆలమూరు శ్రీ జనార్దన స్వామివారిని దర్శించుకున్న హైదరాబాద్ భక్తులు.



**ఆలమూరు సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):**ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్దన స్వామి వారిని మంగళవారం హైదరాబాదు నుంచి వచ్చిన భక్తులు దర్శనం చేసుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు సాదర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు క్షేత్ర మహత్యాన్ని వారికి తెలియజేశారు. నారద ప్రతిష్ఠిత నవ జనార్దన ఆలయాల్లో నాలుగవ క్షేత్రంగా ఆలమూరు విలసిల్లుతుందని, ఇక్కడి స్వామి వారు అత్యంత మహిమాన్వితులని ఆయన వివరించారు. పురాతనమైన ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## గొల్లప్రోలు మండలంలో ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవాలు




**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ ఉత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ దుర్గాదేవి ఆదేశాల మేరకు చేబ్రోలు 10వ నంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా కార్యదర్శి పోసిన సత్యనారాయణ, గొల్లప్రోలు మండల బీజేపీ అధ్యక్షుడు సింహాద్రి అప్పన్న, మండల కార్యదర్శి అచ్చారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నపిల్లల పోషకాహారం, ఆరోగ్యం విషయంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని వివిధ కేంద్రాల్లో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో చిన్నారుల తల్లులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు , అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గాడలో ముంపుకు గురైన ప్రత్తి పొలాల పరిశీలన



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఇటీవల సంభవించిన 'అర్నాబ్' తుఫాను కారణంగా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో ముంపుకు గురైన ప్రత్తి పొలాలను ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ సీతారామ శర్మ, మండల వ్యవసాయ అధికారి సత్యనారాయణ సంయుక్తంగా సందర్శించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, తుఫాను వల్ల దెబ్బతిన్న ప్రత్తి పంటను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ సీతారామ శర్మ మాట్లాడుతూ.. ముంపునకు గురైన ప్రత్తి పొలాలలో వడలు తెగులు ఎక్కువగా ఆశించే అవకాశం ఉందని, రైతులు దీనిని గమనించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుగా పొలాల్లో నిలిచిన మురుగునీటిని తక్షణమే బయటకు తీసివేయాలిలని నీరు తీసివేసిన తర్వాత ఎకరాకు 20 కిలోల యూరియా, 15 నుండి 20 కిలోల పొటాష్ ఎరువులను వేసుకోవాలిలని వడలు తెగులు గమనించిన పొలాలలో ఒక లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును కలుపుకొని, మొక్కల మొదళ్ళు బాగా తడిచేలా పోసుకోవాలిలని ప్రత్తి పంటను రక్షించుకోవడానికి రైతులు యాజమాన్య పాటించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు మండలంలో 'అర్నాబ్' తుఫాను పంట నష్టం పరిశీలన

**: రైతులకు వ్యవసాయ అధికారుల కీలక సూచనలు**





**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఇటీవల సంభవించిన 'అర్నాబ్' తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు గొల్లప్రోలు మండలంలో నీట మునిగిన పంట పొలాలను జిల్లా, మండల వ్యవసాయ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల పరిధిలోని చేబ్రోలు, లక్ష్మీపురం గ్రామాల్లోని వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు, పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి, గొల్లప్రోలు మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ సందర్శించారు.నీట మునిగిన వరి చేలను పరిశీలించి, తుఫాను వల్ల జరిగిన పంట నష్టాన్ని వారు అంచనా వేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు మాట్లాడుతూ, తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను కాపాడుకోవడానికి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరి పొలాల్లో ముంపు నీరు నిల్వ ఉండకుండా వెంటనే డ్రైనేజీ ద్వారా బయటకు తీసివేయాల అన్ని నీరు తీసివేసిన తర్వాత ఎకరాకు 20 కేజీల యూరియా, 10 నుండి 15 కేజీల పొటాష్ ఎరువులను కలిపి పంటకు వేయాలి.అన్ని దీనివల్ల మొక్కలు త్వరగా కోలుకుంటాయి అన్ని వర్షాల తదనంతరం పంటకు తెగుళ్ల ఆశించే అవకాశం ఉన్నందున, నివారణ చర్యగా ఒక లీటర్ నీటికి 2 మిల్లీలీటర్ల హెక్సాకోనజోల్ చొప్పున కలిపి పంటపై పిచికారీ చేయాలి అని తెలిపారు.రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేస్తూ, ఆర్బీకే సిబ్బంది రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి తగిన సలహాలు అందించాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో రైతులు, సంబంధిత రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలేరు జలాశయంలో 38 లక్షల చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ





**మత్స్యశాఖ అధికారి వి కృష్ణారావు సూచనలతో ఇన్‌స్పెక్టర్ బి రాజేంద్ర ఆధ్వర్యంలో విడుదల**

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరంలో ఉన్న ఏలేరు జలాశయం వద్ద ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ ఆధ్వర్యంలో మేలు రకం చేప పిల్లల విడుదల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పాల్గొని ఏలేరు జలాశయంలో 38 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. కాకినాడ జిల్లా మత్స్యశాఖ అధికారి వి కృష్ణారావు సూచనలతో, మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకినాడ జిల్లా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన ప్రభుత్వ మత్స్య విత్తన క్షేత్రాల్లో తయారైన మేలు రకం చేప పిల్లలను జలాశయంలోకి విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఏలేరు జలాశయంలో చేప పిల్లలను విడుదల చేయడం ద్వారా చేపల ఉత్పత్తి పెరిగి మత్స్యకారులకు మరింత ఉపాధి లభిస్తుందని, వారి జీవనోపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఏలేరు జలాశయంలో లభించే చేపలు రుచికి ప్రసిద్ధి చెందాయని, చేపల ఉత్పత్తి పెరగడం వల్ల జలాశయం పరిసర ప్రాంత ప్రజలకు కూడా నాణ్యమైన ప్రోటీన్ ఆహారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులు జలాశయంలో వేట నిర్వహించరాదని, చిన్న కన్ను వలలను వేటకు ఉపయోగించరాదని సూచించారు. వేట నిషేధ కాలంలో మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వంతో చర్చించి అవసరమైన సహాయ సహకారాలు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఏ శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖ అధికారులు వి కృష్ణారావు, కె కరుణాకర్, ఎస్సెస్సీ కోఆర్డినేటర్ సత్యనారాయణ తహసీల్దార్ కె కీర్తి, ఆప్కాఫ్ వైస్ చైర్మన్ బలసాడి రంగారావు, నాలుగు మండలాల ఎంపీడీవోలు ఎంవిఆర్ కుమార్ బాబు, రామరాజు వర్మ, ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మూది నారాయణస్వామి, కూటమి నాయకులు బొదిరెడ్డి గోపి, అలమండ చలమయ్య, మామిడి లలిత, మైరాల కనకారావు, జిగటాపు సూరిబాబు, కర్రోతు గాంధీ, కోట్ల కృష్ణ, నూకతాటి ఈశ్వరుడు, మత్స్యశాఖ అధికారులు అనురాధాదేవి, నూకరాజు, పలువురు అధికారులు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి నూతన కమిటీ ఎన్నిక

**:-చైర్‌పర్సన్‌గా వడ్డే రంగస్వామి,వైస్ చైర్‌పర్సన్‌గా జెల్లీ మంచాలమ్మ ఎన్నిక**





**ఎరిగేరి,సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం ఎరిగేరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు.ఈ ఎన్నికల్లో చైర్‌పర్సన్‌గా వడ్డే రంగస్వామి,వైస్ చైర్‌పర్సన్‌గా శ్రీమతి జెల్లీ మంచాలమ్మ నూతనంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఇతర కమిటీ సభ్యులు కూడా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎరిగేరి గ్రామ పెద్దలు రామలింగప్ప, బసవరాజు, పాండవగల్ గ్రామం నుండి రామాంజనేయులు తదితర గ్రామ పెద్దలు పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ నాయుడు నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్,వైస్ చైర్‌పర్సన్ మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధిలో పాఠశాల యాజమాన్య కమిటీ కీలక పాత్ర పోషించాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, హాజరు శాతం మెరుగుదల,మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాల్లో కమిటీ సభ్యులు చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ సమన్వయంతో పనిచేసినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.నూతన కమిటీ పాఠశాల అభివృద్ధికి కృషి చేసి ఎరిగేరి పాఠశాల కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొని నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసి కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ పవర్లిఫ్టింగ్ పోటీలకు ఆర్థిక సాయం కోరిన శంకరరావు

**ముఖ్యమంత్రికి విజ్ఞప్తి.. ఎమ్మెల్యే ద్వారా వినతిపత్రం అందజేత**



**ఎటపాక, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** అమెరికాలోని రెనో, నెవాడాలో అక్టోబర్ 2026లో జరగనున్న ప్రపంచ క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ మాస్టర్స్ పవర్లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించనున్న భద్రాచలానికి చెందిన జాతీయ పవర్లిఫ్టింగ్ ఛాంపియన్ డి.వి. శంకరరావు తనకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ప్రపంచస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అయ్యే ప్రయాణం, శిక్షణ, ఇతర ఖర్చుల కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ తన కోచ్ గొంగడి వెంకట రామిరెడ్డితో కలిసి భద్రాచలం ఎమ్మెల్యేను తెల్లం వెంకట్రావును మంగళవారం కలిశారు. ముఖ్యమంత్రికి పంపేందుకు వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.

**హార్ట్ బైపాస్ అనంతరం పవర్లిఫ్టింగ్‌లోకి..**

హార్ట్ బైపాస్ శస్త్రచికిత్స అనంతరం పవర్లిఫ్టింగ్‌లోకి ప్రవేశించిన శంకరరావు జాతీయస్థాయిలో అనేక పతకాలు, రికార్డులు సాధించారు. 2025లో కోజికోడ్‌లో జరిగిన జాతీయ పోటీల్లో నాలుగు బంగారు పతకాలతో పాటు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సాధించారు. 2026లో ఫరీదాబాద్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకం, ఛత్రపతి సంభాజీనగర్‌లో జరిగిన పోటీల్లో ఎనిమిది రజత పతకాలు సాధించారు. అంతేకాకుండా నాలుగు రికార్డు గుర్తింపు సంస్థలతో పాటు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోనూ గుర్తింపు పొందినట్లు తెలిపారు. ప్రపంచ వేదికపై భారత పతాకం ఎగురవేయాలనే లక్ష్యం ప్రస్తుతం మాస్టర్స్-4, 74 కిలోల విభాగంలో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన శంకరరావు, ఈ పోటీల్లో పతకం సాధించి భారతదేశంతో పాటు తెలంగాణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో ఉన్నారు. హార్ట్ బైపాస్ శస్త్రచికిత్స అనంతరం ప్రపంచస్థాయి పవర్లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటూ ముందుకు సాగుతున్న తన క్రీడా ప్రయాణం సీనియర్ పౌరులకు, గుండె శస్త్రచికిత్సలు మరియు ఇతర వైద్య చికిత్సల అనంతరం కోలుకుంటున్న వారికి ధైర్యం, వ్యాయామం, క్రమశిక్షణపై స్ఫూర్తినిస్తుందని శంకరరావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖేలో ఇండియా, ఖేలో భారత్ నీతి, ఫిట్ ఇండియా వంటి కార్యక్రమాల స్ఫూర్తికి అనుగుణంగా అంతర్జాతీయ క్రీడా ప్రతిభను ప్రోత్సహించేలా తన విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి రూ.5 లక్షల ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు.

## కౌతాళం పాఠశాల ఎస్ఎంసి కమిటీ ఎన్నికల సజావుగా ముగిసేందుకు సహకరించిన కూటమి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు మరియు మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజనంద్



**కౌతాళం, సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఉలిగయ్య మరియు కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు ఆదేశాల మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పాఠశాల కమిటీ ఎన్నికలు కౌతాళంలో సజావుగా ముగిసాయి.కౌతాళం మండల కేంద్రంలో జడ్పీ హై స్కూల్, కస్తూరిబా గాంధీ,కన్నడ ఎంపీపీ, తెలుగు ఎంపీపీ, పింజరి వీధి ఎంపీపీ స్కూల్లలో పాఠశాల చైర్మన్లు, వైస్ చైర్మన్లు మరియు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడానికి సహకరించిన కూటమి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, పాఠశాల ఉపాధ్యాయులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల చైర్మన్లుగా ఎన్నికైన అభ్యర్థులు నిరంతరం పాఠశాలను సందర్శిస్తూ సలహాలు సూచనలు అందిస్తూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరు వెంకటపతి రాజు, మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజానందు, రైతు అధ్యక్షుడు గిరి, ముకన్న,రమేష్, యువ నాయకులు సుల్తాన్ సుభాన్, గొట్టయ్య,లింగేష్, నబి,కృష్ణకాంత్, పింజరి షేక్,మైను, నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిపూడి లో మహిళ ను హత్య చేసి గోదావరి నదిలో పడవేసిన ఆటో డ్రైవర్





**తాళ్లపూడి, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళను హత్య చేసి గోదావరి నదిలో పడేసిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.పోలవరం మండలం కొత్త పట్టిసీమ గ్రామానికి చెందిన వింటి ఆదిలక్ష్మి (36) తాళ్లపూడిలోని ఓ స్వీట్ షాపులో పనిచేస్తోంది. సోమవారం రాత్రి నుంచి ఆమె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు తాళ్లపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా సోమవారం రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో తాడిపూడి గ్రామానికి చెందిన షేక్ యాకోబ్ కు చెందిన ఆటోలో ఆమె ఎక్కినట్లు గుర్తించారు. ఆటో తాడిపూడి వద్దకు చేరుకున్న తర్వాత స్మశాన ర్యాంపు వద్ద ఆమెను దింపి హత్య చేసి, అనంతరం మృతదేహాన్ని గోదావరి నదిలో పడేసినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.అయితే హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మహిళ మృతదేహం కోసం గోదావరి నదిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు

## ఎస్ఎంసీ కమిటీకి భాను చైర్మన్‌గా ఏకగ్రీవ ఎన్నిక





**బేతంచెర్ల, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మినిగ శ్రీదేవి ఆధ్వర్యంలో నూతన పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.కమిటీ చైర్మన్‌గా ఎస్. భాను, వైస్ చైర్మన్‌గా కె. లక్ష్మీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు 15 మంది సభ్యులను కమిటీలోకి ఎంపిక చేశారు.అనంతరం నిర్వహించిన తొలి సమావేశంలో పాఠశాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల వంద శాతం హాజరు సాధించడం, పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడం, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం వంటి అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు.నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులకు ప్రధానోపాధ్యాయురాలు మినిగ శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లొడ్డ రామమద్దయ్య, వారాల రాముడు, లొడ్డ శేఖర్, వల్లంపాడు వెంకటేశ్వర్లు, పొట్టల శివనారాయణ, నాల్లాడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ పెరెంట్స్ కమిటీ కి తెదేపా మాజీ అధ్యక్షులు పజ్జూరు బుల్లి అభినందనలు...!!





**జి.కొండూరు :(సెప్టెంబర్ 29,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** నేడు పాఠశాల పెరెంట్స్ కమిటీ ఎన్నికలు జరగగా జి.కొండూరు మండల కేంద్రము లోని ఎస్ ఎస్ ఆర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెరెంట్స్ కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఈతాకుల జవలమ్మ ని, అదేవిధంగా మండల పరిషత్ ఉన్నత పాఠశాల పెరెంట్స్ కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కూరెళ్ళ నిరంజన్ గారిని, వైస్ చైర్మన్ గా ఎన్నికైన జనగాం స్వాతి ని జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు ( బుల్లి) ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు, పాఠశాల లో చదువుతున్న విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల వసతులను అందిస్తుందని అవన్నీ విద్యార్థులకు అందుతున్నాయా లేదా, భోజనం నాణ్యత గురించి ఎప్పటికప్పుడు ఆరా తీసుకుని విద్యార్థులకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లోమైలవరం టి ఎన్ టి యూ సి కమిటీ సభ్యులు ఉయ్యూరు చంద్రశేఖర్ గారు ,ఉయ్యూరు రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ గా సోడె.ముత్తయ్య ఏకగ్రీవం







**నాడు ఆదివాసి ఉద్యమాల కోసం పోరాటం.....**

**నేడు విద్యార్థుల భవిష్యత్తుకు భాషటక ముత్తు......**

**కూనవరం సెప్టెంబర్ 29 ( ప్రజాజ్యోతి)** పోలవరం జిల్లా కూనవరం మండలం లోని కోతులగుట్ట ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో డి.ప్రణతి బయాలజీ టీచర్ అధ్యక్షతన నిర్వహించిన పాఠశాల యాజమాన్యం కమిటీ(పి టి ఏం) ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో సోడే ముత్తయ్యను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్గా పేరెంట్స్ అందరు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ముత్తయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు తలెత్తుతున్న సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలబడతానని ప్రతి సమస్యకు తనకు చేతనైనంత వరకు పరిష్కార దిశగా పనిచేస్తానని వచ్చినటువంటి పేరెంట్స్ అందరికీ హామీ ఇవ్వడం జరిగింది.ప్రిన్సిపాల్ వి.రాధిక పద్మశ్రీ మాట్లాడుతూ ఎన్నుకోబడిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు స్కూల్ అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా 12 మంది సభ్యులతో స్కూల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.పాఠశాల యాజమాన్య నూతన కమిటీ వివరాలు సభ్యులు మరియు ఎస్ ఎం సి చైర్మన్ సోడె.ముత్తయ్య వైస్ చైర్మన్ జై. శ్రీలక్ష్మి 12 మంది ఎస్ఎంసి కమిటీ సభ్యులుగా కే సత్యనారాయణ, ఎస్. శోభారాణి, సిహెచ్ వీరస్వామి, ఎస్.రమాదేవి, కే మునేశ్వరరావు, ఎస్ రామయ్య, పి. లక్ష్మీ ప్రసన్న,కే. బ్రహ్మయ్య, పి.రాజులు, కే సత్యం సభ్యులుగా ఎన్నికైనారు. ఈ యాజమాన్యం కమిటీ కి హాజరైన తల్లిదండ్రులు 482 మంది ఎస్ఎంసి సమావేశానికి హాజరయ్యారు. ఉపాధ్యాయురాలు 14 మంది, అవుట్ ఫోర్స్ ఇన్ టీచర్స్ ఐదుగురు ఈ సమావేశానికి పాల్గొన్నారు.

## ఆలమూరు కొత్తురు సెంటర్ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**ఆలమూరు సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం మండల కేంద్రం ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు నిర్వహించారు. ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పాజీ ఆధ్వర్యంలో, జనసేన నాయకుడు, పినపళ్ల మాజీ సర్పంచ్ సంగీత శుభాష్, జనసేన నాయకుడు చల్లా బాబీ సహకారంతో ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయా తరగతులకు ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఎస్ఎంసీ చైర్‌పర్సన్‌గా ఆలమూరు గ్రామానికి చెందిన తిరణం పూజా సూరిబాబు, వైస్‌చైర్మన్‌గా చింతలూరు గ్రామానికి చెందిన దాసరి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కోట సరస్వతి, చిలువూరి శ్రీదేవి, అమలదాసు దుర్గాభవాని, మల్లాడి వీరవేణి, పులుపు సంధ్యారాణి, దొమ్మేటి రాజేశ్వరి, ఎస్. దుర్గాదేవి, ఎల్ల వెంకటేశ్వరి, మేడిశెట్టి ప్రసాద్, వేమల వెంకటరమణ, వెంటపల్లి దుర్గాప్రసాద్, అయినవిల్లి సత్యనారాయణ, గంట రవికుమార్‌లను తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐదు తరగతులకు సంబంధించి మొత్తం 15 మంది ప్రతినిధులు ఎన్నిక కాగా, వారిలో తొమ్మిది మంది మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నారు.ఈ సందర్భంగా సంగీత శుభాష్, చల్లా బాబీ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ సభ్యులంతా ఐకమత్యంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని పేర్కొంటూ, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ కమిటీ సభ్యులు తెలిపారు.

## మహిళల భద్రతపై జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు.



**విద్యార్థులకు అవగాహన కల్పించిన మహిళా వింగ్ డి.ఎస్పి బి.వేణుగోపాల్.**

**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.**అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం.మహిళల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసినట్లు, ఆపదలో ఉన్న మహిళలకు ఉమెన్ వింగ్ పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పాడేరు మహిళా విభాగ డి.ఎస్పి బి.వేణుగోపాల్ భరోసా ఇచ్చారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆయన మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆపద కాలంలో ఆదుకునే విధంగా వన్ స్టాప్ సెంటర్లను జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వన్ స్టాప్ సెంటర్లలో మహిళల భద్రతకు పూర్తి రక్షణ ఉంటుందని,వారు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిలింగ్ లతోపాటు న్యాయపరమైన సహకారము లభిస్తుందని ఆయన తెలిపారు అదే విధంగా ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ను ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు. శక్తి యాప్లో అత్యవసర సమయాలలో ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేయడం ద్వారా సమాచారం పోలీసు వ్యవస్థకు చేరి తక్షణమే వారు సమీప పోలీసులను అప్రమత్తం చేసి మహిళలకు రక్షణ కల్పించే ఏర్పాట్లను చేస్తారని వివరించారు. కేవలం అత్యవసర సమయాల్లో మాత్రమే కాకుండా మహిళలకు కావలసిన న్యాయ సలహాలను ఈ యాప్ ద్వారా పొందవచ్చునని వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వీటిపై అవగాహన కల్పించి శక్తి యాప్ ని వినియోగించేలా చూడాలని ఆయన సూచించారు.అనంతరం మండలంలోని మహిళా సంరక్షణ కార్యదర్శులతో మాట్లాడి గ్రామాల్లో ప్రతి వారు శక్తి యాప్ నివినియోగించేలా చూడాలని వారికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రమీల, అధ్యాపకులు తవిటి నాయుడు,కవిత అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆమదాలవలస మున్సిపల్ చైర్మన్ రేసులో చిన్ని అల్లం శెట్టి

- విద్యార్థి దశ నుండే రాజకీయ ప్రస్థానం
- కౌన్సిలర్ గా , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా వివిధ పదవుల్లో అనుభవం
- ప్రజలతో సత్సంబంధాలు..
- చైర్మన్ అభ్యర్థిత్వంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ

**ఆమదాలవలస,ప్రజాజ్యోతి న్యూస్( రిపోర్టర్ : జగ్గనాయుడు ):** ఆమదాలవలస మున్సిపాలిటీ చైర్మన్ పదవికి సంబంధించి రాజకీయ వర్గాల్లో చర్చలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు (చిన్ని) పేరు కూడా తెరపైకి రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సోమవారం నాడు జిల్లా స్థాయిలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆమదాలవలస మున్సిపల్ చైర్మన్ పదవికి సంబంధించి రెండు దరఖాస్తులు అందినట్లు సమాచారం. వీటిలో ఒకటి వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్‌ది కాగా, మరొకటి వైఎస్సార్సీపీ పార్టీ రాష్ట్ర అనుబంధ బూత్ కమిటీ కార్యదర్శి అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు (చిన్ని) సమర్పించినట్లు తెలుస్తోంది. అయితే ఈ రెండు దరఖాస్తుల్లో చిన్నికి పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. దీనికి ప్రధాన కారణం ఒక నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరగాలని ఎమ్మెల్యే పదవి కళింగ సామాజిక వర్గానికి చెందినప్పుడు మిగతా పదవులు మిగిలిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు వచ్చేలా చేయాలని వైసీపీ పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పడంతో నేటి చైర్మెన్ పదవి చిన్ని సామాజిక వర్గానికి దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

**విద్యార్థి దశ నుండే నాయకత్వ ప్రస్థానం**

బీకాం విద్యను అభ్యసించిన చిన్ని విద్యార్థి దశలోనే నాయకత్వ బాధ్యతలు చేపట్టారు. ఆమదాలవలస జూనియర్ కళాశాలలో విద్యార్థి కార్యదర్శిగా చైర్మెన్ గా పనిచేస్తూ విద్యార్థుల సమస్యలు వారి అవసరాలపై స్పందించే అవకాశాన్ని పొందారు. చిన్న వయసులోనే ఆయన నాయకత్వ బాధ్యతలు నిర్వహించడం ఆయన రాజకీయ ప్రస్థానానికి పునాది వేసింది.

**కాంగ్రెస్ నుండి వైఎస్సార్ కాంగ్రెస్ వరకు .. వివిధ బాధ్యతల్లో సేవలు**

చిన్ని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో పట్టణ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం మున్సిపల్ రాజకీయాల్లోకి అడుగుపెట్టి ,2014 నుండి 2019 వరకు కౌన్సిలర్ గా , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ప్రజాప్రతినిధి బాధ్యతలు నిర్వహించారు. మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధిగా పనిచేసిన కాలంలో స్తానిక సమస్యలు , పట్టణ పాలన ,ప్రజల అవసరాలపై ఆయనకు అవగాహన పొందే అవకాశం లభించింది. ఈ అంశం ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ పదవిలో ఆయనకు ప్రాధాన్యం కల్పిస్తోందనే భావన అందరిలో కనిపిస్తుంది

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనూ కీలక బాధ్యతలు**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం చిన్ని వివిధ సంస్థాగత బాధ్యతలు నిర్వహించారు. 2017లో శ్రీకాకుళం జిల్లా సేవాదళ్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 2019 నుంచి 2024 వరకు జేసీఎస్ మున్సిపల్ సచివాలయ కోఆర్డినేటర్‌గా సేవలందించారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర అనుబంధ బూత్ కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

**ప్రజలతో మమేకమయ్యే నాయకుడిగా గుర్తింపు!**

చిన్ని రాజకీయ ప్రస్థానంలో ప్రజలతో సన్నిహిత సంబంధాలకు ప్రాధాన్యం ఉంది. కేవలం పార్టీ నాయకులతోనే కాకుండా, వివిధ వార్డుల్లోని ప్రజలతోనూ నిరంతరం మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తుంటారు. మున్సిపాలిటీలోని వివిధ ప్రాంతాల్లో ఆయనకు పరిచయాలు ఉండటం, స్థానిక సమస్యలపై అవగాహన కలిగి ఉండటం చైర్మన్ అభ్యర్థిత్వ చర్చల్లో ప్రస్తావనకు వస్తున్న అంశాలుగా ఉన్నాయి.

**మున్సిపల్ వ్యవహారాల్లో అనుభవం.. బాధ్యతల నిర్వహణలో పరిచయం**

గతంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేసిన అనుభవం చిన్ని రాజకీయ ప్రస్థానంలో ఒక ముఖ్యమైన అంశంగా చెప్పవచ్చు. మున్సిపల్ వ్యవహారాలు, స్థానిక ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలపై ఆయనకు అనుభవం ఉంది. ఈ అనుభవం చైర్మన్ పదవికి సంబంధించిన పరిశీలనలో ప్రాధాన్యం పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు :**

గతంలో మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా పనిచేసిన బొడ్డేపల్లి సత్యవతికి అనుంగ శిష్యుడిగా ,అనంతరం తమ్మినేని సీతారాం తో చిన్ని సన్నిహిత రాజకీయ అనుబంధం కలిగి ఉన్నారు. వారితో ఉన్న అనుబంధం, రాజకీయ అనుభవాల ద్వారా నేర్చుకున్న అంశాలు చిన్ని రాజకీయ ప్రస్థానానికి తోడ్పాటును అందిస్తున్నాయి. అయితే చైర్మన్ అభ్యర్థిత్వంపై తుది నిర్ణయం పార్టీ నాయకత్వ పరిశీలన, రాజకీయ సమీకరణాలు, సంబంధిత నిబంధనలపై ఆధారపడి ఉండనుంది.

**కుటుంబానికీ ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు**

చిన్ని కుటుంబానికి కూడా స్థానిక ప్రజాసేవలో ప్రత్యేక నేపథ్యం



ఉంది. ఆయన తల్లి అల్లంశెట్టి అమ్మాజీ 1995 నుంచి 2000 వరకు కౌన్సిలర్‌గా, 2000 నుంచి 2005 వరకు మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలిగా పనిచేశారు. ఈమెతో పాటు చిన్ని భార్య అల్లంశెట్టి చిన్న 2017 లో పట్టణ డ్వాక్రా సమాఖ్య అధ్యక్షురాలిగా , ఉన్నత పాఠశాల నిర్వహణ కమిటీ చైర్ పర్సన్ గా బాధ్యతలు నిర్వహించారు.

**సామాజిక సమీకరణాలపైనా చర్చ**

ఆమదాలవలస మున్సిపల్ చైర్మన్ పదవికి సంబంధించి సామాజిక సమీకరణాలు కూడా చర్చల్లో ప్రస్తావనకు వస్తున్నాయి. గతంలో వివిధ సామాజిక వర్గాలకు రాజకీయ పదవుల్లో ప్రాతినిధ్యం కల్పించాలనే అంశంపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు, పార్టీ అంతర్గత సమీకరణాలపై స్థానికంగా చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో చిన్ని అభ్యర్థిత్వానికి పార్టీ ఎక్కువ మొగ్గు చూపించే అవకాశం ఉందని సర్వత్రా గుసగుసలు వినిపిస్తున్నాయి.

**చిన్ని అభ్యర్థితత్వం పై ఉత్కంఠ**

వైఎస్సార్సీపీ పార్టీ నుండి ఇచ్చాపురం నుంచి నాలుగు, పలాస నుంచి మూడు, ఆమదాలవలస నుంచి రెండు దరఖాస్తుల రావడంతో ఆయా ప్రాంతాల్లో చైర్మన్ అభ్యర్థుల ఎంపికపై రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

# వాకలపూడి పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా కుండల మణికంఠ స్వామి వైస్ చైర్మన్ గా దినాలు ఏకగ్రీవ ఎన్నిక

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి పీఎం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. పాఠశాల ఎస్ఎంసీ నూతన చైర్మన్‌గా కుండల మణికంఠ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధానోపాధ్యాయులు ఎం ఈఓ-2 శ్రీనివాస్ కుమార్ ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు 280 మంది ఈ ఎన్నికల్లో పాల్గొన్నారని తెలిపారు. వారంతా కలిసి తొలుత 19 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, ఆ తర్వాత సభ్యులంతా ఏకాభిప్రాయంతో కుండల మణికంఠ స్వామిని ఎస్ఎంసీ చైర్మన్‌గా ఎన్నుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మణికంఠ స్వామి మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్తులంతా కలిసి తనను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల రూపురేఖలు మార్చడానికి, విద్యార్థుల వసతుల కల్పనకు తన వంతు పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్ఎంసీ ఎన్నికల్లో గ్రామ ప్రజల అభిప్రాయానికి, ఏకాభిప్రాయానికి ప్రాధాన్యం ఇచ్చిన



స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీకి ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. జనసేన పార్టీ నాయకుడు సలాది శ్రీనివాస బాబు మాట్లాడుతూ.. గతంలో కూడా మణికంఠ చైర్మన్‌గా ఉంటూ పాఠశాల విద్యార్థులకు ఇక్కడే సొంతంగా భోజనం వండించి వడ్డించిన ఘనత సాధించారని కొనియాడారు. ఎమ్మెల్యే పంతం నానాజీ పిలుపు మేరకు కూటమి సభ్యులు, జనసేన నాయకులు, వీర మహిళల ఆధ్వర్యంలో మణికంఠను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య కుమారి, పీడీ శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ చైర్మన్ మణికంఠ స్వామిని, వైస్ చైర్మన్ దీనాలని గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# గౌరీదేవిపేట విద్యా కమిటీ ఎన్నికల్లో కూటమి హవా

చైర్మన్‌గా సారంగి సౌజన్య..
వైస్ చైర్మన్‌గా గౌరవరపు రాజు ఎన్నిక

**ఎటపాక, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా కమిటీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులు సత్తా చాటారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, అభ్యర్థుల మధ్య ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికల ప్రక్రియలో కూటమి బలపరిచిన 14 మంది అభ్యర్థులు విజయం సాధించగా, వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి ఒక్కరు మాత్రమే గెలుపొందారు. కూటమి తరఫున పోటీ చేసిన సారంగి సౌజన్య విద్యా కమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. అలాగే గౌరవరపు రాజు వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు కూటమి నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూటమి బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించడంతో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ ప్రతినిధులు పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడం, మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని పలువురు నాయకులు సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సమన్వయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు



అమరవరపు రాము, మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆకుల కొండలరావు, మార్తా చంటి, ముక్కెర భద్రరావు, అడ్డాల శ్రీను, కాటిబోయిన మోహన్‌రావు, గుండె సుధాకర్, ములకలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విలీన మండలాల న్యాయవాదుల సంఘానికి నూతన కమిటీ

కన్వీనర్‌గా ఇల్లా చిన్నారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**ఎటపాక, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** చింతూరు డివిజన్ విలీన మండలాల న్యాయవాదుల సంఘం నూతన కమిటీని మంగళవారం ఎటపాక మండల కేంద్రంలో నిర్వహించిన న్యాయవాదుల అత్యవసర సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో విలీన మండలాల న్యాయవాదుల సంఘం కన్వీనర్‌గా ఇల్లా చిన్నారెడ్డిని, కో-కన్వీనర్లుగా ఇసంపల్లి శ్రీను, లక్ష్మీనారాయణ, పెదముత్యం ప్రతాప్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా తిరువీధుల మల్లికార్జున్, కొత్తపల్లి రాంబాబు, మోసం సంజీవ్‌రావు, విజ్జగిరి రవితేజ, ప్రవీణ్, తానికొండ వాసు, సున్నం వెంకటరమణ, ఆత్రం నవీన్, దుర్గాప్రసాద్, కామేష్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు సీనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్, గూడపర్తి నాగరాజు, అవులూరి సత్యనారాయణ, పేరాల నాగరాజు, పాయం రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా షేక్ హసీనా ఏకగ్రీవ ఎన్నిక

వైస్ చైర్మన్‌గా ప్రమీల ఎంపిక
హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**ఎటపాక, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నవరం కాలనీ ప్రాథమిక పాఠశాల నూతన పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) చైర్మన్‌గా షేక్ హసీనా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు సుస్మిత ఆధ్వర్యంలో కమిటీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. కమిటీ వైస్ చైర్మన్‌గా ప్రమీలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు తమవంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని నూతన చైర్మన్, వైస్ చైర్మన్లు స్పష్టం చేశారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కామవరం గ్రామంలో విద్యా కమిటీ చైర్మన్ గా జాకిర్ హుస్సేన్,వైస్ చైర్మన్ గా వరలక్ష్మి



**కౌతాళం, సెప్టెంబర్ 29** ప్రజా జ్యోతి కామవరం ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికల్లో కూటమి మద్దతుదారులు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో భాగంగా,ఇరు పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తల సమన్వయంతో కమిటీలను కైవసం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఈ విద్యా కమిటీల ఏర్పాటు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన మెరుగుపడుతుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని స్థానిక కూటమి నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. అనంతరం జాకిరి ఉసేని మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు మరియు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వీరికి స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రశాంతంగా ముగిసిన తాడివలస పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక

- చైర్‌పర్సన్‌గా మెట్ట ధనలక్ష్మి, వైస్ చైర్మన్‌గా తమ్మినైన ప్రసాదరావు ఎంపిక
- శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ




**తాడివలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ,గండ్రేడు ఎం.పి.యూ.పి పాఠశాలల్లో స్కూల్ యాజమాన్య కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంతంగా జరిగాయి. వీటిలో తాడివలస ఏస్.ఎం.సి కమిటీ చైర్‌పర్సన్‌గా మెట్ట ధనలక్ష్మి, వైస్ చైర్మన్‌గా తమ్మినైన ప్రసాదరావు సభ్యులందరి మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో మొత్తం కమిటీ ఏకగ్రీవంగా ఏర్పడటంలో గ్రామ పెద్దలు, పరిసర గ్రామాల పెద్దలు కీలక పాత్ర పోషించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. గోపాలరావు తెలిపారు.అందరి సహకారంతో ఎన్నికలు సజావుగా, సామరస్యపూర్వకంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గతంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్‌గా పనిచేసిన తమ్మినైన అమ్మాజీ, వైస్ చైర్మన్‌గా సేవలందించిన తమ్మినైన అమ్మినాయుడుతో పాటు కమిటీ సభ్యులు పాఠశాల అభివృద్ధికి అందించిన సేవలను ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. వారి సేవలకు పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఏర్పడిన స్కూల్ యాజమాన్యం కమిటీ సభ్యులకు మాజీ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# గొల్లప్రోలులో విద్యా కమిటీ చైర్మన్లకు ఘన సన్మానం

**నూతన విద్యా కమిటీలు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి: కడారి తమ్మయ్య నాయుడు**

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్, బాయ్స్ హైస్కూల్‌లో మంగళవారం జరిగిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కూటమి అభ్యర్థులను పట్టణ జనసేన కార్యాలయంలో జనసేన నాయకులు ఘనంగా సన్మానించారు.పట్టణ జనసేన నాయకులు కడారి తమ్మయ్య నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికైన చైర్మన్లను అభినందించి శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా కడారి తమ్మయ్య నాయుడు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి నూతన కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా, కూటమి ప్రభుత్వం విద్యా



రంగానికి పెద్దపీట వేస్తోందని, ఆ నమ్మకాన్ని నిలబెడుతూ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సత్కార మహోత్సవ కార్యక్రమంలో గొల్లప్రోలు పట్టణ జనసేన పార్టీ నాయకులు, వివిధ వార్డుల ఇన్‌ఛార్జ్‌లు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొని నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు




# బద్వేల్‌లో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**20 మంది అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని బద్వేల్ పట్టణంలో బీజేపీ, అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సమాజంలో నిరుపేద పిల్లలు, గర్భిణుల సంరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న 20 మంది అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సత్కరించారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్, బీజేపీ పట్టణ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య రాయల్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రవీంద్రల సంయుక్త ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం, దేశ భవిష్యత్తు అయిన చిన్నారుల సంరక్షణ కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా వారిని గౌరవించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్వైజర్ అరుణ, రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్, టీడీపి యువ నాయకులు మనోజ్, లక్ష్మీదేవి, టౌన్ జనరల్ సెక్రెటరీ ఆంజనేయులతో పాటు పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రధాని మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**దువ్వూరు, సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి )** రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఎ) సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల అధ్యక్షులు సంపత్ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం వీఆర్ఎలు సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా సమ్మె చేపట్టారు. అనంతరం మానవహారం చేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖలో సుమారు 20 వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లుగా కేవలం రూ.10,500 జీతంతో వీఆర్ఎలు దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీఆర్ఎల సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. తెలంగాణ తరహాలో వీఆర్ఎలకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వారిని సెటిల్మెంట్ వీఆర్ఎలుగా నియమించాలని, అర్హులైన వీఆర్ఎలకు 70 శాతం పదోన్నతులు కల్పించాలని కోరారు. మరణించిన వీఆర్ఎల కుటుంబాల్లో వయసుతో సంబంధం లేకుండా ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని ఏపీ వీఆర్ఎ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ తరపున ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, నిజాం, సుబ్బారాయుడు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా పొందూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్.ఎం.సి ఎన్నికలు

**- చైర్మెన్ గా రాంబిల్లి వనజాక్షి, వైస్ చైర్మన్ గా పోలాకి రాజారావు**

**- శాలువాతో సత్కరించిన చిగిలపల్లి రామ్మోహన్, అనకాపల్లి విజయలక్ష్మీ**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రధాన ఉపాధ్యాయురాలు ఏం వాగ్దేవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికలో ఎస్.ఎం.సి చైర్మెన్ గా రాంబిల్లి వనజాక్షి , వైస్ చైర్మన్ గా పోలాకి రాజారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి పొందూరు మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల అభివృద్ధి స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ల పాత్ర అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు .ఈ కార్యక్రమంలో మండల



ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు కాలేపు శ్రీనివాస రావు ,విద్యార్థుల తల్లిదండ్రులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రాకకు రేపల్లెలో సన్నాహాలు ముమ్మరం

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**



**రేపల్లె సెప్టెంబరు 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబరు 1న రేపల్లెలో పాల్గొననున్న పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ సూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో రేపల్లె పట్టణంలో కొనసాగుతున్న ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్‌తో కలిసి ఆయన పరిశీలించారు.ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, ప్రజా వేదిక ప్రాంగణం, లబ్ధిదారులతో సీఎం ముఖాముఖి నిర్వహించే ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా నిర్వహించిన ఏఎస్ఎల్ సందర్భంగా సీఎం భద్రతా అధికారులు, జిల్లా అధికారులతో పలు అంశాలపై చర్చించారు. సీఎం పర్యటించే మార్గం, ట్రాఫిక్, పార్కింగ్, ప్రజా ప్రతినిధులు కలిసే ప్రాంతాలు తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.పింఛన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం ప్రజా వేదిక వద్ద సీఎం ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్న నేపథ్యంలో ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. రేపల్లె పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవోలు బి.శ్రీదేవి, నరసింహారావు, ఏ.హరికుమార్, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, డీఎస్పీ అబ్దుల్ అజీజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, సీఎం సెక్యూరిటీ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన తాడివలస పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక

**- చైర్‌పర్సన్‌గా మెట్ట ధనలక్ష్మి, వైస్ చైర్మన్‌గా తమ్మినైన ప్రసాదరావు ఎంపిక**

**- శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ**







**తాడివలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గండ్రేడు ఎం.పి.యూ.పి పాఠశాలల్లో స్కూల్ యాజమాన్య కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంతంగా జరిగాయి. వీటిలో తాడివలస ఏస్.ఎం.సి కమిటీ చైర్‌పర్సన్‌గా మెట్ట ధనలక్ష్మి, వైస్ చైర్మన్‌గా తమ్మినైన ప్రసాద రావు సభ్యులందరి మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో మొత్తం కమిటీ ఏకగ్రీవంగా ఏర్పడటంలో గ్రామ పెద్దలు, పరిసర గ్రామాల పెద్దలు కీలక పాత్ర పోషించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. గోపాలరావు తెలిపారు.అందరి సహకారంతో ఎన్నికలు సజావుగా, సామరస్యపూర్వకంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గతంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్‌గా పనిచేసిన తమ్మినైన అమ్మాజీ, వైస్ చైర్మన్‌గా సేవలందించిన తమ్మినైన అమ్మినాయుడుతో పాటు కమిటీ సభ్యులు పాఠశాల అభివృద్ధికి అందించిన సేవలను ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. వారి సేవలకు పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఏర్పడిన స్కూల్ యాజమాన్యం కమిటీ సభ్యులకు మాజీ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన షిరిడిసాయి విద్యార్థులు



**దువ్వూరు, సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి )** కడప నగరంలోని మునిసిపల్ ఇండోర్ స్టేడియంలో సోమవారం జరిగిన 70వ స్కూల్ గేమ్స్ భాగంగా జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో అండర్ -బాలికల విభాగంలో సంజీవ లహరి ప్రథమ స్థానం గోల్డ్ మెడల్,అండర్ -14 బాలుర విభాగంలో నవీన్ కుమార్ ద్వితీయ స్థానం సిల్వర్ మెడల్ సాధించారు.అక్టోబర్ జరిగే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారని తైక్వాండో మాస్టర్ మారుగాని సుధీర్ కుమార్ తెలిపారు.విద్యార్థుల విజయం పట్ల శ్రీ షిరిడి సాయి స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు వారి తల్లిదండ్రులు. ఆనందం వ్యక్తం చేశారు.

# అన్నదానం మహాదానం

**- మహారాజా మార్కెట్లో భారీ అన్నదాన కార్యక్రమం**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** వినాయక నవరాత్రులు సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో మహారాజా మార్కెట్ ఆవరణంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. టైలర్ యూనియన్ ,మార్కెట్ వర్తకులు ఆధ్వర్యంలో ప్రతీ ఏటా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ మేరకు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహారాజా మార్కెట్ వ్యాపారస్తులు , టైలర్ యూనియన్ సభ్యులు అన్నదాన సేవలో పాల్గొన్నారు.

# జి.కొండూరు మండల జడ్పిటిసి పదవి పోటీకి సై అంటున్న పలువురు నాయకులు....!!!

**జి.కొండూరు :(సెప్టెంబర్ 29,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండలంలో త్వరలో జరగనున్న జడ్పిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిష్టానం పోటీ చేయమని ఆదేశిస్తే.... తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు, ఇందిరా ప్రియదర్శిని అంకెం సురేష్,పజ్జూరు రవికుమార్ (వెంకయ్య) తదితరులు పోటీకి ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ ముగ్గురితో పాటు... మరొక ముగ్గురు టికెట్ ఇస్తే పోటీ చేస్తామని ప్రచారం జరుగుతుంది.ఈసారి జెడ్పిటిసి స్థానం మహిళలకు కేటాయిస్తే టిడిపి మహిళా నాయకురాలు, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్, రాష్ట్ర కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని పోటీ చేస్తే గెలుపు తథ్యమని అలాగే జిల్లా చైర్ పర్సన్ అయ్యే అవకాశాలు ఉంటాయని మండలంలో పలువురు టిడిపి కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ జడ్పిటిసి స్థానాన్ని మహిళలకు కాకుండా పురుషులకు కేటాయిస్తే అంకెం సురేష్ కి ఇవ్వాలని పలువురు కార్యకర్తలు బహిరంగానే చెబుతుండటం విశేషంగా చెప్పవచ్చు.అంకెం సురేష్,ఆయన సతీమణి ఇందిరా ప్రియదర్శిని మొదటి నుండి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని,అలాగే గతంలో కొందరు పార్టీ మారమని అవకాశాలు ఇచ్చినా పార్టీ మారకుండా తను నమ్ముకున్న తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని అలాంటి నాయకుడు జడ్పిటిసి గా ఉంటే జి.కొండూరు మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందని పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.అలాగే పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన పార్టీ గెలుపుకు కృషి చేస్తానని అంకెం చెబుతున్నారు. అలాగే పజ్జూరు రవికుమార్(వెంకయ్య),ఈ



నాయకుడు గతంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. మండలంలో మంచి గుర్తింపు ఉంది. ఈయన సతీమణి గతంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేశారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. పార్టీ అధిష్టానం జడ్పిటిసి కి పోటీ చేయమని ఆదేశిస్తే... పోటీ చేస్తానని లేక పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన పార్టీ గెలుపుకు కృషి చేస్తానని చెబుతుండటం విశేషం...! ఏది....ఏమైనా పార్టీ అధిష్టానం మండల జడ్పిటిసి స్థానాన్ని ఏ నాయకుడికి పోటీకి అవకాశం కల్పిస్తుందో.... చివరికి ఆ అభ్యర్థి పేరు ఖరారు కానుందో..... తెలియాలంటే ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే....!!!

# మట్టి గుట్టలకు రెక్కలు రాత్రి వేళల్లో తరలిపోతున్న చింతలపూడి కాలువ మట్టి

**విచ్చలవిడిగా దందా**

**అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు**





**తాళ్లపూడి, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామ పరిధిలోని చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ ప్రాంతంలో మట్టి మాఫియా ఆగడాలు శృతి మించుతున్నాయి. విపత్కర సమయాల్లో కాలువకు ఎక్కడైనా గండ్లు పడినప్పుడు పూడ్చడానికి నిల్వ చేసిన విలువైన మట్టి గుట్టలను కొందరు అక్రమార్కులు అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. రాత్రి కాగానే జేసీబీలు, లారీలతో దండెత్తి రాత్రి సమయాల్లో గుట్టలను నేలమట్టం చేస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత బహిరంగంగా మట్టి దోపిడీ జరుగుతున్నా సంబంధిత శాఖల నిఘా కొరవడటంపై స్థానికుల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపమే అక్రమార్కులకు వరంగా మారిందని ఆరోపిస్తున్నారు. అత్యవసర సమయంలో కాలువ మరమ్మతులకు ఉపయోగించాల్సిన మట్టిని ఇలా దోచేయడం వల్ల భవిష్యత్తులో కాలువకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

# ఎస్ఎంసీ ఎన్నిక బహిష్కరించిన కోటిపల్లి గ్రామస్తులు







**- మజ్జిలపేటలో కోరం లేక వాయిదా**

**- పాఠశాలలో తరగతుల విలీనం పై తల్లిదండ్రుల నిరసన**

**పొందూరు,ప్రజాజ్యోతి న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్య కమిటీ ఎన్నికను పొందూరు మండలంలోని కోటిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు బహిష్కరించగా, మజ్జిలపేట పాఠశాలలో కోరం లేక ఎన్నిక వాయిదా పడింది. మంగళవారం ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఎంసీ ఎన్నికలకు ఈ రెండు పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు దూరంగా ఉండటంతో ఎన్నికల ప్రక్రియకు ఆటంకం ఏర్పడింది.గతంలో కోటిపల్లి పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యాబోధన జరిగేది.అయితే ఇటీవల 3,4,5 తరగతులను మజ్జిలపేట ప్రాథమికోన్నత పాఠశాలలో విలీనం చేశారు. ఈ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న కోటిపల్లి గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎంసీ ఎన్నికలను బహిష్కరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నం నాయుడు తెలిపారు.తమ గ్రామంలోని పాఠశాలలోనే ఒకటి నుంచి ఐదో తరగతి వరకు కొనసాగించాలని ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు, కోటిపల్లి నుంచి మజ్జిలపేట పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఎస్ఎంసీ ఎన్నికలకు హాజరుకాలేదు. దీంతో అవసరమైన కోరం లేక ఎన్నిక వాయిదా పడినట్లు మజ్జిలపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసరావు తెలిపారు.గ్రామంలోనే అన్ని తరగతులను కొనసాగించాలన్న కోటిపల్లి గ్రామస్తుల డిమాండ్‌తో రెండు పాఠశాలల్లోనూ ఎస్ఎంసీ ఎన్నికల నిర్వహణ నిలిచిపోయింది. .

# తోవి ఎంపీపీ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా రంగస్వామి







**:- తోవిలో రసవత్తరంగా జరిగిన విద్య కమిటీ చైర్మన్ ఎన్నికలు**

**కౌతాళం,సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి** కౌతాళం మండలం తోవి గ్రామంలో ఎంపీపీ పాఠశాల నందు కాయిన్ సిస్టం ద్వారా ఓటింగ్ వేయడం జరిగింది. తోవిలో ఈ విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికల్లో రసవత్తరంగా జరిగాయి.సీఐ యుగేందర్ మరియు మరియ ఎంఈఓ-2 శోభరాణి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికల్లో 119 ఓట్లు పోల్ అవ్వగా వైసీపీ అభ్యర్థి రంగస్వామికి 61, టీడీపీ అభ్యర్థి లక్ష్మన్నకు 58 ఓట్లు రావడం జరిగింది.మూడు ఓట్లు తేడాతో రంగస్వామి గెలుపొందడం జరిగింది.అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు తమవంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని నూతన చైర్మన్ స్పష్టం చేశారు.అనంతరం నూతన పాలకవర్గాన్ని ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయ బృందం,గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసప్ప,మాజీ ఉప సర్పంచ్ జైరాం,పెద్ద ఈరన్న,లక్ష్మన్న,చిన్న ఈరన్న,మరెన్న,యల్లప్ప విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు,పోలీస్ సిబ్బంది సోమ్లా నాయక్,నారాయణ, విజయ్,వీర భాస్కర్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గుక్కెడు మంచినీళ్ల కోసం 15 ఏళ్లుగా ఎదురుచూపులు!

**అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధుల నిర్లిప్తతపై సిపిఐ ఆగ్రహం**

**ఏజీ గార్డెన్‌లో ఖాళీ బిందెలతో కడప--బెంగళూరు జాతీయ రహదారిపై నిరసన**





**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** రాయచోటి మున్సిపాలిటీ సమీపంలోని ఏజీ గార్డెన్‌లో గత 15 సంవత్సరాలుగా నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏజీ గార్డెన్ ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక మహిళలతో కలిసి కడప--బెంగళూరు జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ఏజీ గార్డెన్‌లో తాగునీటి సమస్యతో వందలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అనేకసార్లు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం చూపలేదని విమర్శించారు. ప్రజలు తాగునీటి కోసం నిత్యం ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు.రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో వెలిగల్లు ప్రాజెక్టు పైప్‌లైన్ ద్వారా తాగునీరు అందిస్తున్నామని ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలకు మాత్రం తాగునీరు అందడం లేదని విమర్శించారు. ప్రజలకు తాగునీరు అందించడంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా రాయచోటి మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఏజీ గార్డెన్‌ను మున్సిపాలిటీ పరిధిలోకి చేర్చి, అక్కడి ప్రజలకు తాగునీటితో పాటు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఏళ్ల తరబడి కొనసాగుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే ప్రజల పక్షాన ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పసుపులేటి కోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి చుక్క జగన్ బాబు, స్థానిక నాయకులు రామ్మోహన్, శ్రీనివాసులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్.**



**రాయచోటి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో వర్షాభావ పరిస్థితులతో పంటలు నష్టపోయిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం చిన్నమండెం మండలంలోని వివిధ ప్రాంతాల్లో పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులతో ఆయన రంగారెడ్డి మాట్లాడారు. మండలంలో కరువు ఛాయలవల్ల నష్టం జరిగిన మామిడి, వేరుశెనగ, వరి తదితర పంటలను రంగారెడ్డి తన బృందంతో పరిశీలించారు. సరైన వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఖరీఫ్ సీజన్‌లో పెట్టుబడులుపెట్టి పంటలు సాగు చేసినప్పటికి వర్షాభావం కారణంగా దిగుబడులు రాక తీవ్రంగా నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. మరోవైపు పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం కూడా తమపై ఆర్థిక భారాన్ని పెంచుతోందని తెలిపారు.అనంతరం మండలంలోని రైతులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను వివరిస్తూ.. పంటలు దెబ్బతినడంతో చేసిన అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నామని, పశువులు, మేకలు, గొర్రెలకు మేత అందించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అందించి, పశువులకు అవసరమైన మేతను కూడా సమకూర్చి, తమను ఆదుకోవాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులు తీవ్రతరమై రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.రైతులతో ముఖాముఖి సమావేశం అనంతరం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాలోని అన్ని మండలాల్లో కేంద్ర బృందాలతో పంట నష్టాన్ని సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఏ మండలంలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు, వర్షాభావ పరిస్థితులవల్ల ఎంతమేరకు నష్టం వాటిల్లిందనే వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించాలని కోరారు.పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని, రైతులు తీసుకున్న బ్యాంకు రుణాల్లో రూ.2 లక్షల వరకు మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే నష్టపోయిన రైతులకు వంద శాతం సబ్సిడీతో ఎరువులు, విత్తనాలు అందించాలని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు.వర్షాభావం, పంట నష్టాలు, అప్పుల భారం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## మోటార్ బైక్ యాత్రకు భారీ స్పందన!..




**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**సి.పి.ఎం, పార్టీ తీసుకున్న అద్భుతమైన మోటారు సైకిల్ యాత్ర,ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు కార్యాలయం, ముందు భారీ ధర్నాకు, విలీన మండలాల్లో మోటార్ బైక్ యాత్రకు అద్భుతమైన స్పందన లభిస్తుంది. ఎక్కడ చూసినా, ఇద్దరు కలిచినా, కలిసి మాట్లాడుకున్నా, మోటార్,బైక్ ర్యాలీలు పై చర్చ విలీన మండలాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.ఎటపాక, మండలంలో మొదలై, విలీన మండలాలను కవర్ చేస్తూసాగే ఈ అపూర్వమైన ఘట్టం, మోటార్ సైకిల్ భారీర్యాలీ ప్రజల్లో కొత్త కోణంలో కనిపిస్తుంది. కార్మికులు కోసం, చిన్న, చిన్న వ్యాపారుల కోసం,చిన్న చిన్నకారు రైతులకోసం, ప్రజలకోసం, పోలవరం ప్రాజెక్టు, నిర్వాశితుల కోసం ప్రస్తుత తరుణంలో అద్భుతమైన నిర్ణయంగా విద్యావంతులు, మేధావులు, వ్యవసాయ కూలీలు రైతులు, వ్యాపార వేత్తలు, చర్చించుకోవడం విశేషం.ఏది ఏమైనా సరైన సమయం లో ప్రజలకోసం నిలబడ్డ పార్టీగా సి.పి.ఎం,పార్టీ ప్రతీ ఒక్కరూ అభినందించాల్సిందే. అనే చర్చ సాగుతోంది.

## జయం ఆదెప్ప పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా మునాఫ్ భాష

**ఉప చైర్మన్‌గా పర్వీన్ భాను ఎంపిక**




**కంబదూరు, సెప్టెంబర్ 29: (ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని జయం ఆదెప్ప సేవామందిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఎస్ఎంసీ చైర్మన్‌గా మునాఫ్ భాష, ఉప చైర్మన్‌గా పర్వీన్ భాను ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, ఉప చైర్మన్‌లకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థుల సేవా సంఘం సెక్రటరీ జి. రవీంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదల, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం నూతన చైర్మన్ మునాఫ్ భాష, ఉప చైర్మన్ పర్వీన్ భాను మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వచ్ఛత హై సేవ పై,డ్వాక్రా మహిళలకు అవగాహన



**దువ్వూరు, సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి )** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా "బిన్ –బ్యాగ్ "పద్ధతి గురించి తడి చెత్త ,పొడి చెత్త వేరు చేసి హరిత రాయబారులకు అంద చేయటం గురించి మంగళవారం ఎంపీడీఓ జవహర్ బాబు డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు.?ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ఇళ్ల వద్ద ఉత్పన్నమయ్యే వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయాలని, వాటిని ప్రతిరోజూ వచ్చే హరిత రాయబారులకు మాత్రమే అందించాలని సూచించారు. రోడ్లపై, కాలువలలో చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ హరికృష్ణ,పంచాయతీ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి మరియు డ్వాక్రా మహిళలు హరిత రాయబారులు పాల్గొన్నారు.

## అనంతగిరి ఎం.పీ.పీ పాఠశాల కమిటీ కమిటీ చైర్మన్ గా చి ట్టం రమేష్. వైస్ చైర్మన్ గా రోజా.

**ఎన్నిక ప్రమాణ స్వీకారం.**



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. ప్రభుత్వ ఆదేశాల మేరకు అనంతగిరి. ఎం.పీ.పీ ఎలిమెంటరీ పాఠశాలలో మంగళవారం నాడు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భవిత.ఉపాధ్యాయులు కే.శ్రీనివాసులు. అప్పారావు. శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థుల. తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ నిర్వహణ జరిగింది. పాఠశాల కమిటీ చైర్మన్గా సి.హెచ్ రమేష్. మహిళ వైస్ ఛైర్మన్ రోజా ఎన్నికయ్యారు అనంతరం తల్లిదండ్రులకు సమక్షంలో ప్రమాణ స్వీకారం ఉపాధ్యాయులు చేయించారు. కమిటీ మెంబర్లుగా శాంతి కుమారి. ఎన్. రాజు.ఎస్. చిన్నారావు. వెంకటలక్ష్మి.చంద్రమ్మ.మిగతా సభ్యులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్. మహిళా వైస్ చైర్మన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కమిటీ చైర్మన్గా మెంబర్లుగా పూర్తి సహకారాలు అందిస్తామని పాఠశాలకు సంబంధించిన ఏ సమస్య ఉన్న పరిష్కార దిశగా అడుగులు వేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు. పాల్గొన్నారు.

# కౌతాళం మండలంలోని 59 పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు విజయవంతం... ఎంఈఓ 2 శోభారాణి




**కౌతాళం, సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** కౌతాళం మండలంలో 59 పాఠశాలలో ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్ లు ప్రశాంతంగా ముగిశాయి అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమన్వయంతో, అంకితభావంతో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ఎంఆర్సి సిబ్బంది అందరికీ ఎంఈఓ రామాంజినేయులు మరియు ఎంఈఓ 2 శోభరాణి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడంలో మీరు అందించిన సహకారం, సమన్వయం మరియు బాధ్యతాయుతమైన కృషి అభినందనీయం. మీ అందరి సమష్టి కృషి వల్లే 59 పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి అని ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## కేజీబీవీ స్కూల్ కమిటీ ఛైర్మన్ గా హెచ్ . సాకమ్మ ఎంపిక




**కంబదూరు సెప్టెంబర్:29 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు మంగళవారం పాఠశాల యాజమాన్య కమిటీ కోసం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రూపా ఆధ్వర్యంలో విద్యార్థినిల తల్లితండ్రుల చేత చేతులు ఎత్తే విధానం తో ఎన్నికలు జరిపారు. స్కూల్ కమిటీ ఛైర్మన్ గా హెచ్ సాకమ్మ, ఉప ఛైర్మన్ గా బెస్త సాకమ్మ లు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణ కోసం టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీ విపక్షనేత కరణం రామ్మోహన్ చౌదరి, టీడీపీ సీనియర్ నాయకులు దండా వెంకటేశులు, లీడ్ క్యాప్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొత్తపల్లి తిప్పేస్వామి, మండల కన్వీనర్ శివన్న, మారుతి కాన్వెంట్ కరెస్పాండెంట్ సురేంద్ర లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ విద్యా వ్యవస్థ బలోపేతం కావడానికోసం ఈ ఎన్నికలు ఎంతో దోహద పడతాయని అన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు,విద్యార్థుల ప్రవర్తన తీరును పసిగట్టడానికి,సిబ్బంది అనుసరిస్తున్న సమయపాలన వంటి వాటిపై( ఎస్.ఎం.సి) పర్యవేక్షణ జరిపి విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. దేశ సమగ్రాభి చెందాలంటే ప్రతి ఇంట ,ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలన్న లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ విద్యకు పెద్ద పీట వేస్తున్నారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో తల్లితండ్రులు పాల్గొన్నారు

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం



**నందవరం, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి ):** మండలంలోని ముగతి గ్రామ పాఠశాలల్లో నూతన పాఠశాల కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడీపీ నాయకులు ముగతి ఈరన్న గౌడ్, భార్గవ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో ఏపీ మోడల్ స్కూల్ ఛైర్మన్‌గా గొల్ల చిన్న లక్ష్మన్న, జెడ్పీ పాఠశాల ఛైర్మన్‌గా ఎం.ఈ. నాగరాజు గౌడ్, న్యూ బీసీ పాఠశాల ఛైర్మన్‌గా జి. రాముడు, ఎంపీయూపీ పాఠశాల ఛైర్మన్‌గా ఈ. రమేష్, ఉర్దూ పాఠశాల ఛైర్మన్‌గా దస్తగిరమ్మ ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని పాఠశాల సిబ్బంది అభినందించారు. పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ ఛైర్మన్‌లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి ....విద్య కమిటీ ఎన్నికలు కీలకం .... తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్




**వల్లూరు గ్రామంలో తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ ఆధ్వర్యంలో విద్యా కమిటీ ఎన్నికలు( ఎస్ఎంసి) ఏకగ్రీవం ....**

**కౌతాళం :** మండలంలోని వల్లూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యా కమిటీ ఎన్నికలు (ఎస్ఎంసి) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ పాల్గొన్నారు. అనంతరం తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అడివప్ప గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాల ఛైర్మన్ పదవులకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ విద్యా కమిటీ ఎన్నికలు పాఠశాల అభివృద్ధి కొరకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల అభివృద్ధికి విద్యా కమిటీ ఎన్నికలు కీలకమని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు అభివృద్ధి బాటలో పయనించడానికి ఈ విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ కన్నడ స్కూలుకు ఛైర్మన్ బోయ రామాంజనేయులు, వైస్ ఛైర్మన్ రమేష్ మరియు తెలుగు పాఠశాలకు ఛైర్మన్ వడ్డే ఈరమ్మ, వైస్ ఛైర్మన్ కురువ లింగన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ కు మరియు విద్యా కమిటీ ఛైర్మన్ లకు, వైస్ ఛైర్మన్ ల కు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు ఆది బసవరాజ్ గౌడ, బోయ మారేసా, బోయ మూకన్నా, బోయ నరసన్న, వడ్డే సిద్ధ, వడ్డే గురుస్వామి, పసుపు సైన్యం కుటుంబ సభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసీ కమిటీకి ఎం. మద్దిలేటి స్వామి ఛైర్మన్‌గా ఏకగ్రీవ ఎన్నిక



**బేతంచెర్ల, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వై. మనోహర్ ఆధ్వర్యంలో నూతన పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. కమిటీ ఛైర్మన్‌గా ఎం. మద్దిలేటి స్వామి, వైస్ ఛైర్మన్‌గా జి. లక్ష్మేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు 10 మంది సభ్యులను కమిటీలోకి ఎంపిక చేశారు. అనంతరం నిర్వహించిన తొలి సమావేశంలో పాఠశాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల వంద శాతం హాజరు సాధించడం, ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచడం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడం, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం వంటి అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులకు ప్రధానోపాధ్యాయులు వై. మనోహర్ అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు రామాంజనమ్మ , షర్మిల, విద్య వాలంటీర్లు శ్రీకాంత్, లీలావతి, ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## జిన్నూరు ఎంపీపీ స్కూల్ విద్యా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఛైర్మన్ గా రాజు, వైస్ ఛైర్మన్ గా మరియమ్మ..



**పోడూరు, (ప్రజా జ్యోతి), సెప్టెంబర్ బి 29:** జిన్నూరు పెద్ద పేట ఎంపీపీ స్కూల్ విద్యా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు. విద్యా కమిటీ ఛైర్మన్ గా రొక్కాల షాలిమ్ రాజు వైస్ ఛైర్మన్ గా ఉన్నమట్ల మరియమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వైస్ ఛైర్మన్ లను పోడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చొప్పల శ్రీనివాస్ గారు నూతన కమిటీని అభినందించారు. పూలమాల సాలువతో ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఛైర్మన్ వైస్ ఛైర్మన్లు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం విజయకుమార్, ఉపాధ్యాయులు కే వెంకటేశ్వరరావు విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజవరం పాఠశాల అభివృద్ధికి నూతన కమిటీ ఛైర్మన్ గా లోవరాజు, వైస్ ఛైర్మన్ గా దేవి బాధ్యతలు




**రౌతులపూడి (ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్ 29 :**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం రాజవరం గ్రామంలోని పాఠశాల కమిటీ నూతన ఛైర్మన్ గా దార్ల లోవరాజు, వైస్ ఛైర్మన్‌గా ఈగల దేవి నియమితుల య్యారు. గ్రామంలో పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యతనిస్తూ కమిటీని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టీడీపీ గ్రామ అధ్యక్షులు చింతకాయల రాజబాబు, మండల మహిళా అధ్యక్షురాలు లాలం కృష్ణవేణి, కూటమి నాయకులు షేక్ షరీఫ్ (వెంకటేష్) తో పాటు గ్రామ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## పల్లెపండుగతో రంగాపురానికి అభివృద్ధి బాట



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: సెప్టెంబర్ 29: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి :** హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం రూరల్ మండలం మలుగూరు పంచా యతీ పరిధిలోని రంగాపురం గ్రామంలో పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో భాగం గా నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభిం చారు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు బీటీ రోడ్డు అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజలకు రాకపోకలకు మరింత సౌకర్యం కలగనుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర పీఏలు వీరయ్య బాలాజీ హాజరయ్యారు హిందూపురం మండలం టీడీపీ కన్వీనర్ హెచ్ ఎన్ రాము శంకర్ బాబు రెడ్డి నరసింహులు గోపాల్ రెడ్డితో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## అభివృద్ధికి ఓటేసిన తల్లిదండ్రులు




**నందవరం, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి ):** కేజీబీవీ పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్‌గా భీమన్న రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ప్రిన్సిపల్ శైలజ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. గత రెండేళ్లలో తాగునీటి సమస్య పరిష్కారం, క్రీడా మైదానం ఏర్పాటు, ఫ్యాన్లు, ఫర్నిచర్ వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేసినట్లు భీమన్న తెలిపారు. తనపై నమ్మకంతో మరోసారి అవకాశం కల్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రెండేళ్లలో పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఖాసింవలి, సొసైటీ ఛైర్మన్ ధర్మపురం గోపాల్, గ్రామ అధ్యక్షుడు భీమశేఖర్ తదితరులు భీమన్నను అభినందించారు.

## మదిరే పల్లె లో...అంగన్వాడి ఉత్సవ వేడుకలు



**దువ్వూరు,సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని గుడిపాడు సెక్టార్ మదిరేపల్లి అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అంగన్వాడి ఉత్సవాలు గుడిపాడు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ సౌజన్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడి సెంటర్లలో పౌష్టికాహారం అందిస్తారని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని గుడిపాడు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ (సెప్టెంబర్ పోషణ మాసం) మరియు సేవా కార్యక్రమాలలో భాగంగా 25 సంవత్సరాల సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ్ ఉత్సవాలు మరియు అంగన్వాడీ ఉత్సవాలు మదిరేపల్లి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పోషకాహార అవగాహన గురించి గర్భిణులు, బాలింతలు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం. అలాగే ఆరోగ్య పరీక్షలు: మహిళలు, పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం గురించి, ప్రధానమంత్రి మాతృ వందన యోజన అర్హులైన వారందరికీ ఈ పథకాన్ని వర్తించే విధంగా మోడీ గారు సంకల్పించారు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాల సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం,మరియు అంగన్వాడి కేంద్రమునకు సంబంధించిన గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమాలు జరపడం జరిగింది,స్థానిక ప్రదర్శనలు పౌష్టికాహార పదార్థాల తయారీ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టర్ నాగరాజు, అంగన్వాడీ టీచర్లు సరోజ, వరలక్ష్మి, ఓబులమ్మ, జయమ్మ, పద్మావతి, ఏఎన్ఎం చందన, చంద్రకళ, ఆశావర్కర్ లక్ష్మీదేవి, ఆయాలు తేజ, చిన్నక్క, మరియు,తల్లిదండ్రులు,గర్భవతులు ,బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,